నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
బుధవారం | 12 మార్చి 2025
పేజీలు 8

# జగన్ ఇంటి ముందు పోరు చేయండి

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** అధికారంలో ఉన్నప్పుడు ఫీజు రీఇంబర్స్‌మెంట్ చెల్లించకుండా, వసతి దీవెన సకాలంలో ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇంటి ముందు యువత పోరు కార్యక్రమాన్ని వైసీపీ నిర్వహించాలని కర్నూలు జిల్లా తెదేపా అధ్యక్షుడు తిక్కారెడ్డి వైసీపీ శ్రేణులకు సూచించారు. అధికారంలో ఉన్నపుడు రోడ్డు పాల్జేసి ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని ఆయన అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గతంలో తెదేపా ప్రభుత్వం విద్యార్థుల తరపున కళాశాలలకు నేరుగా ఫీజు రీఇంబర్స్‌మెంట్ చెల్లిస్తే ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం తన ప్రచార ఆర్భాటం కోసం లక్షల రూపాయలు ఖర్చు చేశారని ఆయన చెప్పారు. 2014-2019లో తెదేపా ప్రభుత్వం 16లక్షల మంది ఫీజు రీఇంబర్స్‌మెంట్ ఇస్తే జగన్ ప్రభుత్వం కేవలం 9లక్షల మందికి అది కూడా

మిగతా 2లో



జిల్లా టీడీపీ అధ్యక్షుడు తిక్కారెడ్డి

## రెప్పపాటు వ్యవధిలో దూసుకెళ్లిన బస్సు..

# ఐదుగురు బలి

- లారీని ఓవర్ టేక్ చేస్తూ ఎదురుగా వస్తున్న రెండు బైక్‌ల పై దూసుకెళ్లిన కర్ణాటక బస్సు
- ఐదుగురి ప్రాణాలను తీసిన అతివేగం
- ఈ విషాద ఘటనలో ఒక నిండు గర్భిణీ దుర్మరణం



అతివేగం, అజాగ్రత్త ఐదుగురి ప్రాణాలను తీసింది. ఒక బస్సు డ్రైవర్ చేసిన ఘోర తప్పిదానికి ఓ రెండు నిండు కుటుంబాలు బలై పోయాయి. రెప్పపాటు వ్యవధిలోనే దూసుకొచ్చిన బస్సు ఐదుగురు పాలిట యమపాశంలా మారి వారి ప్రాణాలను బలి తీసుకుంది. ఈ విషాద ఘటనలో ఒక గర్భిణీ స్త్రీ కూడా ఉండటం మరింత కలచివేసింది. ఈ దుర్ఘటన మంగళవారం ఆదోని మండలం పాండవగల్లు గ్రామ సమీపంలో జాలమంచి క్రాస్ రోడ్డు వద్ద చోటుచేసుకుంది. ఆదోని నుంచి రాయచూరు వెళ్లేందుకు కర్ణాటక రాష్ట్రానికి చెందిన కేఏ37ఎఫ్ 0711 నెంబరు గల ఆర్టీసీ బస్సు.. అతివేగంతో లారీని ఓవర్ టేక్ చేస్తూ, అటునుంచి ఎదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలపైకి దూసుకెళ్ళింది. దీంతో వేర్వేరు ప్రాంతాల రెండు కుటుంబాలకు చెందిన మొత్తం 5మంది మృత్యు ఒడిలోకి చేరుకున్నారు. ఈ ఘటనలో బస్సులో ప్రయాణిస్తున్న కొంతమంది గాయపడ్డారు. ఈ ప్రమాదంపై సమాచారం అందుకున్న పోలీసులు, అధికారులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను అధికారులు ఆదోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

2లో

ఆదోని,ఆదోని టౌన్, మేజర్ న్యూస్:





ప్రమాదం జరిగిన చోటును పరిశీలిస్తున్న పోలీసులు



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన దంపతులు

## పేదల రక్తాన్ని పీలుస్తున్న

# మట్కా మహమ్మారి

- కాయ్ రాజా కాయ్ అంటూ విచ్చలవిడిగా నడుస్తున్న మట్కా
- దృష్టిసారించని పోలీసులు

2లో



జిల్లాలో మట్కా మహమ్మారి పేదల రక్తాన్ని పీలు స్తున్న మహమ్మారిగా తయారైంది. అడపా దడపా దాడులు తప్ప జిల్లా పోలీసులు ప్రత్యేక దృష్టి సారించడం లేదు. దీంతో పేద,మధ్య తరగతి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. జిల్లాతో పాటు నగరంలోని ఆసుపత్రులు,బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, మురికివాడల్లో మట్కా కాయ్ రాజా కాయ్ అంటూ విచ్చలవిడిగా కొనసాగుతుంది. మట్కా డాన్‌లపై కేసులు పెట్టి జైళ్లకు పంపించినా వారి ప్రవర్తనలో మార్పు రాక పోగా మట్కాను కొత్త పుంతలు తొక్కిస్తూ వాట్సప్, ఆన్‌లైన్ ద్వారానే కాకుండ ఏరి యాల వారిగా కూడా మట్కాను విస్తరింపచేశారు. దీనిపై సూర్య ఇస్తున్న ప్రత్యేక కథనం..

# కన్నుల పండుగలా శ్రీ జ్వాలా నరసింహ స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం

- వేలాదిగా తరలివచ్చిన భక్తులు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన ఎగువ అహోబిలంలో శ్రీ జ్వాల నరసింహస్వామి, చెంచులక్ష్మి అమ్మవార్ల కళ్యాణోత్సవం కన్నుల పండుగలా జరిగింది. అహోబిలం 46వ పీఠాధిపతి సమక్షంలో అహోబిలం మఠం జనరల్ మేనేజర్ మురళీధరన్, జాబితా సలహా సభ్యులు వైకుంఠం, మనియార్ / అడ్మినిస్ట్రేషన్ సుదర్శన్ ల ఆధ్వర్యంలో కళ్యాణోత్సవం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ జ్వాల నరసింహ స్వామి శ్రీదేవి భూదేవి అమ్మవార్లకు

మిగతా 2లో



స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

## మాతృ మరణాలు లేకుండా

# వైద్యసేవలు అందించాలి



మాట్లాడుతున్న కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, మేజర్ న్యూస్ ప్రతినిధి :** క్షేత్ర స్థాయిలో గర్భవతుల నమోదు వందశాతం చేయాలని మాతృ మరణాలు జరుగకుండ వైద్యసేవలు అందించాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ భాషా వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వైద్య,ఆరోగ్య

మిగతా 2లో

# పేదల పట్టాల పై పెద్దల కన్ను

- పట్టాదారుల స్థలం మాయం
- ప్రభుత్వ పట్టాల స్థలాల పై ప్రైవేటు లేఔట్
- అధికారులే పట్టాలిచ్చారు..అధికారులే తెలియదంటున్నారు..
- న్యాయం చేయాలంటూ లబ్ధిదారుల ఆందోళన

2లో



రెవెన్యూ అధికారులతో వాగ్వివాదం చేస్తున్న లబ్ధిదారులు

# జగన్ ఇంటి ముందు పోరు చేయండి

(మొదటి పేజి తరువాయి)

విడతల వారీగా ఇచ్చి విద్యార్థులను మోసం చేసిందని ఆయన చెప్పారు. డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, ట్రిపుల్ ఐటి ఇతర కోర్సులు పూర్తి చేసినా ఉన్నత విద్య చదివే అవకాశం లేక సతమతమయ్యారని, ఇప్పుడు ఏ మొహం పెట్టుకుని ధర్నాలు చేస్తారని ఆయన ప్రశ్నించారు. జగన్ పాలనలో ఫీజు రీఇంబర్స్‌మెంట్ రాక శ్రీకాకుళం జిల్లాలో ఒక యువతి పోలీస్‌స్టేషన్ ముందే కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యాయత్నం చేసింది నిజం కాదా? అని ఆయన ప్రశ్నించారు. 2021-22లో 60వేల రూపాయల ఫీజు చెల్లించక పోతే పరీక్షలు రాయనీయమని తాకీదు ఇచ్చింది నిజం కాదా? అని ఆయన ప్రశ్నించారు. చిత్తూరు జిల్లాలో 2018-19 సంవత్సరంలో పూర్తి చేసిన కోర్సుకు 15 రోజుల్లో 57 వేల రూపాయలు చెల్లించకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కాలేజీ విద్యార్థికి లీగల్ నోటీసు ఇచ్చింది మరిచారా? అని ఆయన వైసీపీని నిలదీశారు. ఇలాంటి ఉదంతాలు కోకొల్లలున్నాయని ఆయన చెప్పారు. జగన్మోహన్‌రెడ్డి తన హయాంలో పెట్టిన బకాయిల గురించి, దోపిడీ గురించి సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రైతు పోరుబాట పిలుపుకు రైతులు స్పందించకపోయినా జగన్‌కు ఇంకా బుద్ధి రాలేదని తిక్కారెడ్డి అన్నారు.

# పేదల రక్తాన్ని పీలుస్తున్న మట్కా మహమ్మారి

(మొదటి పేజి తరువాయి)

యువత,మద్య తరగతి కుటుంబీకులు సామాజిక మాద్యమాల్లో మట్కాకు అలవాటు పడి తమ జీవితాలను బుగ్గిపాలు చేసుకుంటున్నారు. అప్పుడప్పుడు దాడులు చేసిన పోలీసులు మట్కా,పేకాట,గంజాయిలను పూర్తిగా నివారించడంలో పూర్తిగా విఫలమవతున్నారని నగర ప్రజలు ఆరోపిస్తున్నారు. రూ.లక్షలతో పట్టుబడినప్పుడు మాత్రం హడావుడి చేసే పోలీసులు మట్కా బీటర్లు,డాన్‌లపై నిఘా పెట్టకపోవడంతో వారు ఆడిందే ఆట..పాడిందే పాటగా.. మారింది. నగరంలోని పలు లాడ్జిలు,బస్టాండ్‌లు,హాస్పిటల్స్,రైల్వే స్టేషన్ల వద్ద బీటర్లను ఏర్పాటు చేసి భారీగా మట్కాను కొనసాగిస్తున్నారు. గత కొన్నేళ్లుగా కర్నూలు నగరంలో మట్కా బీటర్లు,డాన్‌లను అరెస్టు చేసినా ఎటువంటి ప్రయోజనం లేకపోయింది. జిల్లాకు పోలీస్‌బాస్‌లు కొత్తగా వచ్చిన సమయంలో మాత్రం హడావుడి చేసి కొందరిని మాత్రం అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి సొమ్మును రికవరి చేసి అరెస్టులు చూపడం తప్పితే వారి కదలికలపై ఎలాంటి నిఘా ఉంచకపోవడంతో మట్కా డాన్‌లు రెచ్చిపోతూనే ఉన్నారు. ఇప్పటికైనా జిల్లా పోలీస్ యంత్రాంగం కర్నూలు,జిల్లాపై ప్రత్యేక దృష్టి సారించి మట్కా,పేకాట,గంజాయిలను పూర్తిస్థాయిలో రూపుమాపుతారా..లేక ఎప్పటిలాగానే వదిలేస్తారా..అనేది వేచిచూడాల్సిందే.

## రెప్పపాటు వ్యవధిలో దూసుకెళ్లిన బస్సు ఐదుగురు బలి

(మొదటి పేజి తరువాయి)

మృతదేహాలను ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రెండు ద్విచక్ర వాహనాలను కర్ణాటక ఆర్టీసీ బస్సు ఢీకొట్టిన ప్రమాదంలో ఆదోని మండలం కుప్పగల్లు గ్రామానికి చెందిన పూజారి ఈరన్న(25), ఆదిలక్ష్మి (20)దంపతులతో పాటు కర్ణాటక రాష్ట్రం మాన్వి పట్టణానికి చెందిన హేమాద్రి (40)భార్య నాగరత్నం (35) కుమారుడు దేవరాజులు ప్రాణాలు కోల్పోయారు. దీనిపై సమాచారం అందుకున్న కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఆదోని డీఎస్పీ హేమలత, రూరల్ సీఐ నల్లప్ప, పెద్దతుంబలం ఎస్ఐ మహేష్ కుమార్ ఇతర అధికారులు ఘటనాస్థలికి చేరుకున్నారు. సహాయక చర్యలను పరిశీలించారు. బస్సు ప్రమాద ఘటనపై రాష్ట్ర మంత్రి టీజీ భరత్, జిల్లా కలెక్టర్ రంజిత్ బాషాలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద ఘటనపై వారు ఆరా తీశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ దుర్ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు. ఇదిలా ఉండగా.. గర్భిణీ కావడంతో ఈరన్న తన భార్య ఆదిలక్ష్మిని చికిత్స కోసం ఆసుపత్రికి తీసుకెళ్ళడానికి ద్విచక్ర వాహనంపై ఆదోనికి బయలుదేరారు. ఇంతలోనే ఈ ఘోరం జరిగిపోవడంతో కుప్పగల్లు గ్రామంలో విశాదఛాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న ఆదోని నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు ఆసుపత్రికి చేరుకుని మృతుల కుటుంబాలను ఓదార్చారు.

## ఎస్.బోయినపల్లి మాజీ సర్పంచ్ నర్సింగ్ నాగరత్నమ్మ మృతి



**వెల్దుర్తి రూరల్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఎస్ బోయినపల్లి మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ నర్సింగ్ నాగరత్నమ్మ 94 మంగళవారం మృతి చెందారు. ఆమెకు ముగ్గురు సంతానం కలరు మొదటి కుమారుడు నర్సింగ్ కాంత రెడ్డి, రెండవ కుమారుడు నర్సింగ్ ప్రభాకర్ రెడ్డి ,ఒక కుమార్తె కలరు, ప్రస్తుతం రెండవ కోడలు నర్సింగ్ శివ జ్యోతి గ్రామ సర్పంచుగా ఈమె కుమారుడు నర్సింగ్ అశోక్ కుమార్‌రెడ్డి వైసిపి జిల్లా యంగ్ విత్ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. నర్సింగ్ నాగరత్నమ్మ మృతి చాలా బాధాకరమని గ్రామస్తులు తెలుపుతున్నారు. జిల్లాతో పాటు మండలంలో నీ ఇరు పార్టీలకు ఈ కుటుంబం చాలా సన్నితంగా ఉండే కుటుంబమని గ్రామస్తులు పేర్కొన్నారు.

# నాటుసారా నిర్మూలనే లక్ష్యం

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** నాటుసారా నిర్మూలనే నవోదయం 2.0 లక్ష్యమని ఆళ్ళగడ్డ ప్రొహిబషన్ అండ్ ఎక్సైజ్ సిఐ విజయ్‌కుమార్ తెలిపారు.మంగళవారం మండలం లోని ఓజి తాండాలో నవోదయం కార్యక్రమంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటుసారా త్రాగితే కలిగే అనర్ధాలను,నష్టాలను ప్రజలకు వివరించామన్నారు.గ్రామాలు,గిరిజన ప్రాంతాల్లో నాటుసారా నిర్మూలనకు అందరు భాగస్వాములు కావాలన్నారు. గ్రామంలో నాటుసారాయి తయారికి,తాగుడుకు దూరంగా ఉండాలని సూచించారు.అనంతరంగ్రామస్తులతో కలిసి నాటుసారా రహిత గ్రామంగా ఉంటామని ప్రతిజ చేయించారు.కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ వరలక్ష్మి,సిబ్బంది సుబ్బయ్య,విఆర్ఓ,జిఎంఎస్‌కే,గిరిజనులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగలా శ్రీ జ్వాలా నరసింహ స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం

(మొదటి పేజి తరువాయి)



ఉదయాన్నే పద్మశాలి సంఘం వారు ఉభయ దారులుగా వ్యవహరించి అభిషేకంలో పాల్గొన్నారు. సాయంత్రం ఉచ్చ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పల్లకిలలో కొలువుంచి అర్చకులు ఎదుర్కోల కార్యక్రమం నిర్వహించారు. అర్చకులు స్వామి అమ్మవార్ల పూలమాలలను తలపై ఉంచుకొని నృత్యం చేసిన తీరు చూపరులను ఆకట్టుకుంది. అనంతరం ఊరేగింపుగా కళ్యాణ మండపం వద్దకు చేరుకున్న స్వామి అమ్మవార్లకు ఆలయ ప్రధాన అర్చకులు కిడాంబి వేణుగోపాలాచార్యులు, అర్చక బృందం పీఠాధిపతి స్వామి ఆధ్వర్యంలో కళ్యాణం తంతు గావించారు. సాంప్రదాయం ప్రకారం నాంది, పురుష సూక్తం, ఉపనయనాది కార్యక్రమాల తంతు ముగియగానే కంకణ ధారణ, జీలకర్ర బెల్లం కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వేలాది మంది తిలకిస్తుండగా మాంగల్య ధారణ తంతు జరిగింది. అనంతరం స్వామి అమ్మవార్ల



పాదాల చెంతన అర్చకులు ముత్యాల తలంబ్రాలు పోశారు.

**దిగువ అహోబిలంలో :** దిగువ అహోబిలంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా ఏడవ రోజైన మంగళ వారం ఉత్సవమూర్తి శ్రీ ప్రహ్లాద వరద స్వామిని వేణుగోపాలస్వామి అలంకారంలో అలంకరించారు. అలాగే శ్రీదేవి, భూదేవి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం వేణుగోపాల స్వామి అలంకారంలో ఉన్న ప్రహ్లాద వరద స్వామికి ప్రత్యేక పూజల అనంతరం ఆలయ మాడ వీధుల గుండా ఊరేగింపుగా మఠం వద్దకు చేరుకున్నారు. మఠం వద్ద 46వ పీఠాధిపతి శ్రీవన్ శ్రీ శఠగోప రంగనాథ యతేంద్ర మహాదేశికన్ స్వామి ఉత్సవ మూర్తులకు మహా మంగళ హారతి సమర్పించి పూజలు నిర్వహించారు. చూర్ణాభిషేకం నిర్వహించిన అనంతరం మధ్యాహ్నం ఉత్సవమూర్తులకు అభిషేకం నిర్వహించారు. రాత్రి పొన్నచెట్టు వాహనంపై శ్రీ ప్రహ్లాద వరద స్వామి కొలువుదీర్చి మాడ వీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు.

# మాతృ మరణాలు లేకుండా వైద్యసేవలు అందించాలి

(మొదటి పేజి తరువాయి)

శాఖ అంశాలపై జిల్లా అధికారులు,మెడికల్ ఆఫీసర్లతో జూం కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావే శం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రుల ద్వారా రోగులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. వైద్యసేవలు అందుతున్న తీరుపై ప్రభుత్వం ప్రజాభిప్రాయాన్ని తెలుసుకుంటుందన్నారు. కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో అందిస్తున్న వైద్య సేవలపై ప్రజల నుండి మంచి ఫీడ్ బ్యాక్ వచ్చిందని జిల్లాలోని అన్ని ఆసుపత్రుల్లో ఇలాగే వైద్య సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. గర్భవతులను వందశాతం పోర్టల్‌లో నమోదు చేసి వారికి సరైన వైద్య సేవలు అందించాలన్నారు. చిప్పగిరి మండలంలో 89శాతం మాత్రమే గర్భవతులను నమోదు చేశారని సమస్య ఏంటని మెడికల్ ఆఫీసర్‌ను ప్రశ్నించారు. కొన్ని సచివాలయాల్లో వెనుకబడి ఉన్నామని వెంటనే చేయిస్తామని సంబంధిత అధికారి వివరించారు. గర్భవతుల నమోదులో అలసత్వం వహించకూడదని అలాంటి అధికారులకు షోకాజు నోటీసులు జారీ చేయాలని డిఎంఅండ్‌హెచ్‌ఓను ఆదేశించారు. అలాగే నవజాత శిశువుల రిజిస్టర్ నమోదుపై సమీక్షించారు. నాన్ కమ్యునికబుల్ వ్యాధుల సర్వేకు సంబంధించి జనాభా అంతటికి పూర్తి స్థాయిలో సర్వే నిర్వహించాలన్నారు. కర్నూలు సర్వజన వైద్యశాలలో అందిస్తున్న వైద్య సేవలపై



ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుప్రతి అభివృద్ధిపై చర్చించేందుకు డెవలప్‌మెంట్ కమీటీ సమావేశాన్ని నిర్వహించాలని ఆదేశించారు. వైద్య సిబ్బంది నియామకాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని కర్నూలు మెడికల్ కళాశాల ప్రిన్సిపల్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి,డిఎంఅండ్‌హెచ్ఓ శాంతికళ, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు,మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ చిట్టి నరసమ్మ, జిజిహెచ్ అడ్మినిస్ట్రేటర్ సింధూ సుబ్రమణ్యం, అడిషనల్ డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ భాస్కర్, డిసిహెచ్ఎస్ డాక్టర్ మాధవి,జిల్లా మలేరియా నిర్మూలన అధికారి నూకరాజు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదల పట్టాల పై పెద్దల కన్ను

**కోసిగి మేజర్ న్యూస్:** పేదలకు ఉండడానికి స్థలంలేక, ఇల్లులేక అర్హులైన వారికి ఇంటి పట్టాలను పంపిణీచేసిన స్థలాలపై పెద్దలకన్ను పడినట్లు జగనన్న కాలనీలో కనిపిస్తుంది. కోసిగి గ్రామంలో దాదాపుగా 30ఎకరాలకుపైగా వైకాపా ప్రభుత్వంలో పేదలకు పట్టాలు పంపిణీచేయడం జరిగింది. ఈ పట్టాలను ప్రభుత్వమే ఇళ్ళు కట్టించి కాలనీ ఏర్పాటుచేస్తామని చెప్పడంతో లబ్ధిదారులు వెయ్యికళ్ళతో ఎదురు చూడడం జరగింది. అయితే వైకాపా ప్రభుత్వం మారిపోయి తెలుగుదేశం ప్రభుత్వం పరిపాలనలోకి రావడంతో జగనన్న కాలనీలో ఖాళీగా ఉన్న స్థలాలపై పెద్దలు కన్ను వేసినట్లు కనిపిస్తుంది. దీనిలో భాగంగానే కుమ్మరి కులస్థులకు దాదాపుగా 20పట్టాలు లబ్దిదారులకు అందజేయడం జరగింది. ఈ పట్టాలను ఎమ్మెల్యే బాల నాగరెడ్డి చేతులు మీదుగా ప్రస్తుతం తహశీల్దార్‌గా ఉన్న రుద్రగౌడు ఆధ్వర్యంలో కుమ్మరి కులస్థులకు పట్టాలు పంపిణీచేశారు. వారి ఆర్థికపరిస్థితి బాగోలేక ప్రభుత్వం నుండి ఇళ్ళు మంజూరయ్యేందుకు ధరఖాస్తు చేసుకున్నా.. మంజూరు కాకపోవడంతో స్థలాలను అలాగే ఉంచుకున్నారు. అయితే రియల్‌ఎస్టేట్ వ్యాపారస్తులు డిష్ నారాయణ అనే వ్యక్తి నుండి భూమిని కొనుగోలు చేయడం జరిగింది. ఈ కొనుగోలులో సర్వే చేయించి వారి వారి హద్దులో లేఔట్‌ను ఏర్పాటుచేశారు. ఈ లేఔట్‌లో ఉన్న స్థలంలో గతంలో తహశీల్దార్ కుమ్మరి కులస్థులకు 18పైగా పట్టాలు అందజేశారు. అయితే ఈవిషయం తెలిసినా కూడా రియల్‌ఎస్టేట్ వ్యాపారస్తులు వారికిచ్చిన పట్టాల రాళ్ళను తొలగించి ప్రైవేటు లేఔట్‌ను ఏర్పాటుచేయడంతో లబ్దిదారులు లబోదిబో మంటున్నారు. ఈ విషయంపై తహశీల్దార్‌కు విన్నవించినా.. పట్టించుకోవడం లేదన్నారు.

**జగనన్న కాలనీలో గందరగోళం:** తెలుగుదేశం ప్రభుత్వం పరిపాలనలోకి వచ్చిన వెంటనే పేదలకు 3సెంట్ల స్థలాన్ని ఇవ్వాలని ఆదేశాలు జారీ చేయడంతో రెవెన్యూ అధికారులు ఏమి చేయలేక, ఏమి చేయాలో తెలియక జగనన్న కాలనీలో సర్వే చేపడుతున్నారు. దీనితో జగనన్నకాలనీలో లబ్దిదారులు ఏమి చేయాలో తెలియక గందరగోళంలో ఉన్నారు. మంగళవారం సర్వేకొచ్చిన రెవెన్యూ అధికారులతో పట్టాదారులువాగ్వివాదానికి దిగడం జరిగింది.పట్టాలు ఇచ్చేది మీరే.. తొలగించేది మేరే.. ఆర్థిక పరిస్థితి బాగోలేక, కట్టుకోవడానికి స్తోమత లేక పేదల పట్టాలేదొరికాయా..?అంటూ అధికారులతో వాదించారు.

**తహశీల్దార్ వివరణ:** తహశీల్దార్ రుద్రగౌడుని వివరణ అడుగగా కుమర్మి కులస్థులకు గతంలో పట్టాలిచ్చామని ఆ స్థలాలను ఎవరు కబ్జాచేశారో తెలియదని.. మళ్ళీ రీ-సర్వేచేసి పరిశీలిస్తామన్నారు. జగనన్న కాలనీలో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు స్థలాలు ఎలా ఉన్నాయి. ఎవరు కట్టుకున్నారు. వాటి పరిస్థితి ఏమిటి..? అని వాటి నివేదికను తయారు చేస్తున్నామని తెలిపారు. నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు చేపడుతున్నామన్నారు. అంతేగాని పట్టాలు తీసుకుంటాం.. స్థలాలు ఆక్రమిస్తాం.. వేరే ఎవరికో ఇస్తాం..వంటివి అవాస్తమని తశీల్దార్ తెలిపారు.



పట్టాలు చూపిస్తున్న కుమ్మరి కులస్తులు

# పన్నుల వసూలుకు నగరపాలక వినూత్న యత్నం

## – బకాయి భవనం వద్ద శాంతియుత నిరసన



యాజమాన్యం నుండి లిఖితపూర్వక లేఖను అందుకుంటున్న అధికారులు

**కర్నూలు నగరం, మేజర్ న్యూస్ :** కర్నూలు నగరపాలక సంస్థ సౌకర్యాలను ఉపయోగించుకుంటూ పన్నులు చెల్లించని బకాయిదారులపై నగరపాలక కొరడా ఝుళిపిస్తోంది. ఆర్థిక సంవత్సరం ముగుస్తున్న నేపథ్యంలో పేరుకుపోయిన లక్షల రూపాయల బకాయిలను రాబట్టేందుకు అదనపు కమీషనర్ ఆర్‌జివి కృష్ణ వినూత్న కార్యక్రమానికి నాంది పలికారు. స్థానిక అబ్దుల్లా ఖాన్ ఎస్టేట్‌లోని డ్రస్ సర్కిల్ వాణిజ్య సముదాయానికి సంబంధించి రూ.6.79లక్షల బకాయిలను చెల్లించకపోవడంతో మంగళవారం డ్రస్ సర్కిల్ ఎదుట అదనపు కమీషనర్, రెవెన్యూ అధికారులు శాంతియుత నిరసన వ్యక్తం చేశారు. తక్షణమే బకాయిలు చెల్లించకపోతే నగరపాలక నుండి పొందుతున్న సదుపాయాలన్నీ ఆపేస్తామని అధికారులు యాజమాన్యానికి హెచ్చరించారు. దీంతో స్పందించిన యాజమాన్యం సాయంత్రంలోపు బకాయిలను చెల్లిస్తామని లిఖిత పూర్వక లేఖను ఇవ్వడంతో అధికారులు నిరసనను ఉపసంహరించుకున్నారు. అలాగే మేడం కాంపౌండ్ వాణిజ్య సముదాయాలకు సంబంధించి రూ.5.57లక్షల బకాయిలను తక్షణమే చెల్లించాలని లేనిచో తదుపరి చర్యలు తీసుకుంటామని యజమాని యం. ఉత్తమ్‌కుమార్‌ను సైతం హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఓ జునైద్,రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు భార్గవ్,తిప్పన్న,ఆర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు సేవ చేయడంలో నర్సులది అత్యంత కీలకపాత్ర

## – రిటైర్డ్ డిఎస్‌పి మహబూబ్ బాషా

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** రోగులకు సేవ చేయడంలో వైద్యులతో పాటు నర్సులు కూడా అత్యంత కీలకపాత్ర పోషిస్తున్నారని ఆయత్ ఫౌండేషన్ అధ్యక్షుడు, రిటైర్డ్ డిఎస్‌పి మహబూబ్ భాషా అన్నారు. మంగళవారం స్థానిక సీతారామ్ నర్సింగ్ కాలేజీ విద్యార్థులకు ఏర్పాటు చేసిన ల్యాంప్ లైటింగ్ కార్యక్ర మానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి రైతు,జవాన్ ఎంత ముఖ్యమో వైద్యరంగంలో వివిధ కోర్సులు చదువుతున్న విద్యార్థులూ అంతే ముఖ్యమన్నారు. నర్సింగ్ విద్యనభ్యసిస్తున్న విద్యార్థులే ప్రాణదాతలని అన్నారు. ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సి పల్ మంజులవాణి మాట్లాడుతూ అమ్మాయి లతో సమానంగా అబ్బాయిలు కూడా నర్సింగ్ విద్యను అభ్యసించడానికి ముందుకు రావడం హర్షణీయమన్నారు. ప్రభుత్వ ఆసుప్రతి నర్సింగ్ సూపరింటెండెంట్ సావిత్రి బాయి మాట్లాడుతూ నర్సింగ్ విద్యార్థులు తెల్లని యూనిఫాం ధరించే విషయంలో నిక్కచ్చిగా ఉండాలన్నారు. నర్సింగ్ స్కూలు ప్రిన్సి పల్ వినోదిని




మాట్లాడుతున్న రిటైర్డ్ డిఎస్‌పి మహబూబ్ బాషా

మాట్లాడుతూ నర్సింగ్ విద్యార్థు లు చదువుతో పాటు క్రమశిక్షణను అలవర చుకోవాలన్నారు. సీతారాం సంస్థల చైర్మన్ సీతమ్మ మాట్లాడుతూ నర్సులు రోగుల పట్ల ప్రేమ, మానవత్వంతో వ్యవహరించాలని కోరారు. ప్రిన్సిపల్ విజయ రాఘవేంద్ర గౌడ్ మాట్లాడుతూ తమ కళాశాల లో అత్యున్నత ప్రమాణాలు నెలకొల్పే దిశగా తాము ప్రయ త్నాలు చేస్తున్నామని అన్నారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చిన్న కొప్పెర్లల్లో పొలం పిలుస్తోంది



**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** మండలంలోని చిన్న కొప్పెర్ల గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి నిరంజన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీ పంటలకు సంబంధించిన ఇ-పంట డేటాను గ్రామ సభలు నిర్వహించి సోషల్ ఆడిట్ తీసుకొనుటకు రైతు భరోసా కేంద్రంలో లిస్టు ఉంచడం జరుగుతుందని అన్నారు. అన్ని రైతు సేవా కేంద్రాలలో ఈ కార్యక్రమాలు నిర్వహించబడుతుందని, రైతులు వారు వేసిన పంట వివరాలు సరిగ్గా ఉన్నాయో లేవో తెలుసుకొని ఏమైనా తప్పులు ఉంటే తమ సిబ్బందికి తెలియజేయాలని అన్నారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ నందు ఇంకా 2,600 మంది రిజిస్ట్రర్ చేసుకోవాల్సి ఉందని, లబ్ధిదారులు వెంటనే రిజిస్ట్రర్ చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ఉచిత కుట్టుమిషన్ల పంపిణీకి దరఖాస్తుల ఆహ్వానం : ఎంపీడీఓ



**మహానంది, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉచిత కుట్టుమిషన్ పంపిణీకి మహిళల నుంచి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంపీడీఓ మహమ్మద్ దౌలా తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మహానంది మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలోని సచివాలయాలలో బిసి, ఓసి పేదింటి మహిళల స్వయం ఉపాధి కొరకై ఈ ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. 2024-25 ఏపీ ఫ్రీ సేవింగ్ మిషన్ కింద ఈ ధరఖాస్తులను కోరుతున్నామని నియోజకవర్గ స్థాయిలో 3 వేల కుట్టుమిషన్లు అందజేసేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ధరఖాస్తులు కోరుతున్నామని అన్నారు. ఆధార్ కార్డ్, 20 నుంచి 40 సంవత్సరాల వయస్సు లోబడి, సంవత్సరానికి రూ.1.50 లక్షల నుంచి రూ.2 లక్షల ఆదాయం మించరాదని తెలిపారు. వితంతు, దివ్యాంగ మహిళలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని తెలిపారు. సచివాలయాలలో మాత్రమే ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ధరఖాస్తు చేసుకున్న మహిళ ఆధార్ కార్డ్, ఆదాయ, కుల ధృవీకరణ పత్రాలు, రేషన్ కార్డ్, మొబైల్ నెంబర్, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, ధరఖాస్తు ఫారంతో సచివాలయంలో నమోదు చేసుకోవాలని తెలిపారు.

# గ్రామాల్లో సారా, మద్యం విక్రయిస్తే చర్యలు : ఎస్సై కేశవ



మాట్లాడుతున్న ఎస్సై కేశవ

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** గ్రామాల్లో నాటు సారా గానీ మద్యం సీసాలు గానీ విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై కేశవ తెలిపారు. మంగళవారం మండలంలోని దుద్యాల, నందికుంట, గువ్వలకుంట్ల, కొత్తమాడుగుల, వెదురుపాడు, జడ్డువారిపల్లి, కొక్కెరంచ, శివపురం, ముసలిమడుగు, ఎర్రమఠం, కప్పిలేశ్వరం, శింగరాజుపల్లి గ్రామాలకు చెందిన పలువురిని స్టేషన్‌కు పిలిపించి 28 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేశారు. ఈ గ్రామాల్లో గతంలో మద్యం కేసుల కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై కేశవ మాట్లాడుతూ 28 మందిపై బైండోవర్ చేసి తహశీల్దార్ ముందు హాజరుపరిచినట్లు తెలిపారు. అలా కాకుండా మళ్లీ గ్రామాల్లో వీరు నాటుసారా గానీ మద్యం విక్రయించినట్లు అయితే కేసు నమోదు చేసి జైలుకు పంపనున్నట్లు తెలిపారు. ఇంకా ఎవరైనా నాటుసారా విక్రయించినట్లు అయితే తమకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# ఫీజు పోరుబాటకు తరలిరండి



పోస్టర్లు విడుదల చేస్తున్న నాయకులు

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** ఫీజు రీయింబర్స్‌మెంట్ అందకుండ మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వంపై వైఎస్సార్‌సిపి ఆద్వర్యంలో చేపడుతున్న నిరసన గళానికి తరలి రావాలని ఎంపిపి తిప్పన్న పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో వైసిపి నాయకులు పోరుబాట పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి అధినేత జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో పాణ్యం మాజీ ఎమ్మెల్యే, నంద్యాల జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఆదేశాల మేరకు నంద్యాల జిల్లాలో చేపడుతున్న పోరుబాటకు మండలంలోని నాయకులు,కార్యకర్తలు,యువత, తల్లిదండ్రులు తరలివచ్చి నిరసనగళం తెలపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ నాగ తిరుపాల్, ఉప్పలపాడు ఎంపిటిసి పుల్లయ్య, వైసిపి నాయకులు జీకె వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రికి స్ట్రెచర్ ట్రాలీలు విరాళం



మాట్లాడుతున్న సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు నగరంలోని శ్రీ విజయదుర్గ కార్డియాక్ కేర్ సెంటర్ వారు రూ.50వేలు విలువ చేసే ఐదు స్ట్రెచర్ ట్రాలీలు విరాళంగా అందచేసినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కె. వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ ఐదు స్ట్రెచర్ ట్రాలీలు ఇవ్వడానికి ముందుకొచ్చిన శ్రీ విజయదుర్గ కాడియా కేర్ సెంటర్ డైరెక్టర్ వసంత కుమార్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వీటిని ఆసుపత్రిలోని ఎమర్జెన్సీ విభాగాలకు అందించనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రమణ్యం, ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్స్ డా. శివబాల నగాంజన్,శ్రీ విజయదుర్గ కార్డియాక్ కేర్ సెంటర్ సిబ్బంది, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# స్కిల్ డెవలప్మెంట్ శిక్షణా కార్యక్రమం



శిక్షణ తీసుకున్న లబ్ధిదారులతో అధికారులు

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో గత నెల 4వ తేదీ నుంచి 6వ తేదీ వరకు 40 మంది మహిళలకు స్కిల్ డెవలప్మెంట్ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. శిక్షణలో పాల్గొన్న వారికి డిఆర్‌డిఏ వెలుగు స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం సర్టిఫికెట్లను మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వెలుగు ప్రాజెక్టర్ డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థికాభివృద్ధికి అనుగుణంగా కావాల్సిన సహకారం అందిస్తామని తెలిపారు. బ్యాంకుల నుంచి రుణాలు వచ్చేలా చేస్తామని తెలిపారు. ప్రతి మహిళ ఆర్థికాభివృద్ధికి అవసరమైన శిక్షణలను ఇవ్వడం జరుగుతుందన్నారు. అన్ని బ్యాంకుల నుంచి పిఎంఈజిపి, పిఎంఎఫ్ఎంఈ పథకాల ద్వారా మండల నుంచి ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఆర్థిక వనరులను సమకూర్చడానికి పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. అనంతరం సర్టిఫికెట్లను అందజేశారు. బ్యాంకులకు సంబంధించిన ఎల్‌డి ఎం రవీంద్రబాబు, స్కిల్ డెవలప్మెంట్ కార్పోరేషన్ ఈడి శ్రీకాంత్ రెడ్డి, కెనరా బ్యాంక్ మేనేజర్ సూర్యదేవర నాయక్, నంద్యాల క్లస్టర్ ఏరియా కోఆర్డినేటర్ పుల్లయ్య, జిల్లా స్థాయి జీవనోపాధుల డిపిఎం బాబురావు, కెనరా బ్యాంక్ ఫీల్డ్ ఆఫీవర్ ప్రవల్లిక, వెలుగు సిసిలు, జాబ్ కోఆర్డినేటర్ నాగరాజు, లబ్ధిదారులు, పాల్గొన్నారు.

# యువత పోరు పోస్టర్ విడుదల



పోస్టర్‌ను విడుదల చేస్తున్న వైసిపి నాయకులు

**ఆత్మకూరు, మేజర్ న్యూస్:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, మాజి ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ఆదేశాల మేరకు యువత పోరు కార్యక్రమం పోస్టర్‌ను విడుదల చేసినట్లు వైసిపి నాయకులు తెలిపారు. మంగళవారం స్థానికి పార్టీ కార్యాలయంలో యువత పోరు కార్యక్రమం పోస్టర్‌ను విడుదల చేసి ఈనెల 12న జరిగే యువత పోరు కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. విద్యార్థులు, నిరుద్యోగులు, యువత పక్షాన నిలిస్తు చంద్రబాబు సర్కార్‌పై నిరసన గళం విప్పేందుకు మాజి ముఖ్యమంత్రి, వైసిపి అధ్యక్షులు వైస్ జగన్ మోహన్ రెడ్డి యువత పోరు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, మహిళ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు నెలలుగా..

# ఖాళీగా ఉన్న ఎస్సై కుర్చీ

- ఇన్చార్జి ఎస్ఐతోనే విధుల నిర్వహణ
- రెగ్యులర్ ఎస్సైని నియమించాలని పలువురి అభ్యర్థన
- ఖాళీగా ఉన్న పోస్టులన్నీ భర్తీ చేయాలి




**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** చాగలమర్రి మండలం జిల్లా కేంద్రం చివరి మండలం కావడంతో మండలంకు సుమారు 33 గ్రామాలు ఉన్నాయి. ప్రతి గ్రామం ఏదో ఒక సమస్యతో మండల కేంద్రంలో రాక తప్పదు. చాగలమర్రి మండలంలో గత ఏడాది డిసెంబర్ నెల నుండి ఇప్పటివరకు చాగలమరి పోలీస్ స్టేషన్ ఎస్సై లేకపోవడం తో ప్రజా సమస్యల పరిష్కారానికి ఆలస్యం అవుతుందని పలువురు భావిస్తున్నారు. గతంలో స్టేషన్లో పనిచేస్తున్న ఎస్ఐ రమేష్ రెడ్డిని ఆకస్మికంగా చిత్తూరు జిల్లాకు బదిలీ చేశారు. ఆనాటి నుండి నేటి వరకు రెగ్యులర్ ఎస్ఐ లేకపోవడంతొ ప్రజా సమస్యల పరిష్కారం కు కుంటుపడుతుంది. చాగలమర్రిలో ఏదో ఒక చోటున సమస్య ఉత్పన్నమవుతుంది. స్టేషన్లో సిబ్బంది కొరత కూడా ఎక్కువగా ఉండడంతో సమస్యల పరిష్కారానికి జాప్యం కావడం జరుగుతుంది. మండలంలో సమస్యాత్మక గ్రామాలతో పాటు ఉరుసు లు తిరుణాలలో జరుగుతున్నాయని సిబ్బంది కొరత వల్ల కూడా ఎక్కువగా ఉండడంతో సమస్యగా మారింది. కావున నాలుగు నెలలుగా రెగ్యులర్ ఎస్ ఐ లేకపోవడం వల్ల ప్రజల అనేక ఇబ్బందులు గురవుతున్నారని రెగ్యులర్ ఎస్సై ని నియమించాలని పలువురు కోరుతున్నారు. అలాగే పలు శాఖలలో ఇన్చార్జి అధికారులతోనే పరిపాలన చేస్తున్నప్పటికీని రెగ్యులర్ అధికారులను నియమించాలని పలువురు కోరుతున్నారు.

## రోడ్డు ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎంపి నాగరాజు



**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** కర్నూలు జిల్లా ఆదోని మండలం పాండవగల్లు వద్ద మంగళవారం చోటు చేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదంపై ఎంపి బస్తిపాటి నాగరాజు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఢిల్లీలో పార్లమెంట్ సమావేశాలలో పాల్గొంటున్న ఆయన ఫోన్ ద్వారా రోడ్డు ప్రమాద ఘటన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కర్ణాటక ఆర్టీసి బస్సు రెండు బైకులను ఢీకొన్న ఘటనలో ఐదుగురు మృతిచెందడం అత్యంత బాధాకరమన్నారు. ఈ ప్రమాదంలో కుప్పగల్‌కు చెందిన భార్యభర్తలు, కర్ణాటకలోని మాన్వికి చెందిన తల్లి, తండ్రి, కుమారుడు ఒకేసారి మరణించడం తన మనసును తీవ్రంగా కలచి వేసిందన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు తెలిపారు. మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నానని ఎంపి తెలిపారు.

## శాంతి భద్రతలకు విఘాతం లేకుండా చర్యలు

- నంద్యాల ఏఎస్పీ మంద జావళి ఆల్ఫోన్స్



బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

**బండి ఆత్మకూరు రూరల్,మేజర్ న్యూస్ :** గ్రామాలలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని నంద్యాల ఏఎస్పీ మంద జావళి ఆల్ఫోన్స్ బండి ఆత్మకూరు పోలీసులకు సూచించారు. మంగళవారం మండలంలోని భోజనం గ్రామంలో ఫ్యాక్షన్ పికెట్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామాలలో పరిస్థితిలపై పోలీస్ సిబ్బందితోపాటు గ్రామ మహిళా పోలీసుతో అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఎవరైనా కొత్త వ్యక్తులు వచ్చిన వారిపై నిఘా ఉంచాలని అల్లర్లు గొడవలు జరగకుండా అప్రమత్తంగా ఉంటూ , గ్రామంలో ఫుట్ పెట్రోలింగ్ చేస్తూ గ్రామ పరిస్థితులను అంచనా వేయాలని, శాంతి భద్రతలకు విఘాతం లేకుండా చర్యలు తీసుకోవాలని ఏవైనా సమస్యలు ఎదురైతే తమ దృష్టికి తీసుకురావాలని సిబ్బందికి ఆదేశించారు. అనంతరం బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్లో ఉన్న పలు రికార్డులను పరిశీలించి గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు ఆవశ్యకతను తెలియజేసి సీసీ కెమెరాలు రామచుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పెండింగ్ కేసుల వివరాలు త్వరగా పరిష్కరించాలని, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు జరగకుండా అవగాహన కల్పించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి ప్రమాదాలు జరగకుండా సైన్ బోర్డ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఏ ఎస్సైఅక్బర్,పోలీసు సిబ్బంది శివలింగం తదితరులు పాల్గొన్నారు.

## బస్సు-ఆటో ఢీ ముగ్గురికి గాయాలు

– ఒకరి పరిస్థితి విషమం

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** తాలుక పోలీస్‌స్టేషన్ పరిధిలోని పుల్లయ్య ఇంజనీరింగ్ కాలేజీ వద్ద ఆటోను బస్సు ఢీకొనడంతో ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా అందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. వివరాల్లోకి వెళితే మంగళవారం కర్నూలు నుండి నందికోట్కూరు వైపు వెళుతున్న ప్యాసింజర్ ఆటోను నందికోట్కూరు వైపు నుండి కర్నూలుకు వస్తున్న ఏపి21 జడ్0644అను నంబరు గల నందికోట్కూరు డిపోకు చెందిన ఆర్టీసి బస్సు ఢీకొనడంతో ఆటోలో ఉన్న రంగాపురానికి చెందిన మారుతి, బాపూజీ నగర్‌కు చెందిన వెంకటలక్ష్మమ్మతో పాటు మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న తాలుక పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని గాయాలపాలైన వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మారుతి,వెంకటలక్ష్మమ్మలు కోలుకుంటున్నారు. ఆటోలో ఉన్న మరో వ్యక్తి కాలు విరగడంతో కర్నూలులోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తాలుక ఎస్ఐ పీరయ్య తెలిపారు.






## నలుగురు వ్యక్తులపై దాడి

– గాయపడ్డ భార్య,భర్తలతో పాటు మరో ఇద్దరు



గాయపడ్డ భార్య,భర్తలు

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** చాగలమర్రి పట్టణంలోని నాయిబ్రాహ్మణ వీధిలో నివాసం ఉంటున్న మహబూబ్‌భాష,బత్తులుబీబీలపై అదే వీధికి చెందిన తాజ్,హుసేన్,తాహీర్‌లతో పాటు మరికొందరు కలిసి గాయపరచారు.గాయపడ్డ భార్య,భర్తలను చికిత్స నిమిత్తం కేరళ వైద్యశాలకు తీసుకెళ్ళారు.విషయం తెలుసుకున్న గాయపడ్డ వారి కూతురుతో పాటు సమీప బంధువు ఆసుపత్రి కి చేరుకున్నారు.విషయం తెలుసుకున్న దాడికి పాల్పడ్డవారు తిరిగి వైద్యశాల వద్దకు వెళ్ళి బీబత్సం సృష్టించి తిరిగి మరోసారి నలుగురిపై దాడి చేసారు.అలాగే వైద్యశాల బయట ఉన్న కారుపై కూడా దాడికి పాల్పడ్డారు.అక్కడే ఉన్న పోలీసుల ముందే దాడి జరగడంతో వైద్య చికిత్సలు పొందుతున్న రోగులు భయభ్రాంతులకు గురయ్యారు. ఈ విషయం తెలుసుకున్న ఆళ్ళగడ్డ రూరల్ సిఐ మురళిధర్ రెడ్డి వైద్యశాలకు చేరుకుని గాయపడ్డ వారిని విచారించారు.ఆదివారం రోజు తాజ్ బంధువు తన మోటర్ సైకిల్‌ను మహబూబ్‌భాష ఇంటి ముందు నిలిపి ఉంచడంతో తమ ఇంటి ముందు బండి ఉంచుతారా అని ఇంటిలోని మహిళలు ఆ వ్యక్తిపై దాడి చేయడంతో ఇరువురి మధ్య మనస్పర్థలు పెరిగి ఈ దాడికి పాల్పడ్డారని పోలీసులు తెలిపారు.ఇరువురు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలియజేసారు.

## తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలి



విద్యార్థులతో ఏవిఆర్ ప్రిన్సిపాల్

**పత్తికొండ, మేజర్ న్యూస్ :** తల్లిదండ్రులకు విద్యాబుద్ధలను నేర్పిన పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఏవిఆర్ స్కూలు ప్రిన్సిపల్ అజ్మీన్, వైస్ ప్రిన్సిపల్ శివశంకర్ నాయుడు పేర్కొన్నారు. మంగళవారం ఏవిఆర్ కళాశాలలో పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శివశంకర్ నాయుడు మాట్లాడుతూ, గురువులతోపాటు తల్లిదండ్రులు కూడ తమ వంతు బాధ్యతగా పిల్లలను చదువుతోపాటు, మంచి మార్గంలో నడిచేలా చూసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రుల ఆవేదనను అర్థం చేసుకొని సక్రమంగా చదువుతూ, పరీక్షలలో మంచి ఫలితాలు సాధించి వారికి ఆనందాన్ని కల్పించడంతోపాటు తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవిఆర్ పాఠశాల, ఉపాధ్యాయులు సిబ్బంది,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మహిళల అభివృద్ధి కూటమి లక్ష్యం



టీడీసీ ఇంచార్జీ రాఘువేంద్రరెడ్డి

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మహిళల అభి వృద్ధి కూటమి లక్ష్యమని టీడీసీ ఇంచార్జీ రాఘ వేంద్రరెడ్డి సేర్కొ న్నారు. మహిళల సంక్షేమమే య కూటమి ప్రభుత్వ లక్ష్యమని టీడీపీ ఇంచార్జీ రాఘ వేంద్రరెడ్డి పేర్కొన్నారు. మాధవరంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, మహిళల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ, 2025-26 బడ్జెట్లో రూ. 4,332కోట్లు కేటాయించిందన్నారు. మహి ళా సాధికారతకు టీడీపీ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఇంటిని సమర్థవంతంగా నడిపే మహిళ రాజకీయాల్లో రాణించి సత్తా చాటగలరని, దివంగత నేత ఎన్టీఆర్ పురుషులతో సమానంగా మహిళలకు ఆస్తి హక్కు కల్పించారన్నారు. అదేవిధంగా సీఎం చంద్రబాబు నాయుడు మహిళల ఆర్థిక స్వవలంభనకు డ్వాక్రా పథకం చేపట్టి వారి జీవన స్థితిగతులను మార్చారని కొనియా డారు. మహిళల పేరు మీద ఇళ్ల పట్టాలు, ఇంటి నిర్మాణా లు, భూమి కొనుగోలు వంటి పథకాలు ఎన్నో అమలు చేసి చూపించారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఉచితంగా ఇళ్లు ఇస్తామని నమ్మించి మాట తప్పి ఓటిఎస్ పేరుతో ఒక్కో మహిళ వద్ద నుంచి రూ.10వేల నుంచి రూ.30వేల వరకు బలవంతంగా వసూలు చేసిన ఘనత జగన్ రెడ్డికే దక్కిందన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తయారు చేసేలా పెట్టుబడి

## సమస్యలను చట్టపరిధిలో పరిష్కరించుకోవాలి : ఎంపీ బైరెడ్డి శబరి



**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** అన్ని కులాలు మతాలను గౌరవించుకుంటూ సోదరభావంతో మెలుగుతూ నంద్యాల పట్టణం జిల్లాలో ప్రశాంత వాతావరణం ఉందని వాటిని ఎన్‌డిఏ ప్రభుత్వంలో భాగస్వామ్యం ఉన్న వారు బాధ్యతగా తీసుకుని ఉమ్మడి ప్రభుత్వం భవిష్యత్తులో కూడా రాష్ట్ర దేశాభివృద్ధికి పాటుపడేలా సహకరించాలని సమస్యను చట్టపరిధిలో పరిష్కరించుకోవాలని నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈసందర్భంగా డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో నిన్న కొందరు తమకు అన్యాయం జరిగిందని నిరసన తెలిపారని తమ హక్కులను కాపాడుకొనేందుకు నిరసన తెలిపే హక్కు ఉందని అయితే ఇతర మతస్తుల కించపరుస్తూ రెచ్చగొట్టే ప్రసంగాలు సమాజానికి నంద్యాల ప్రజానీకానికి మంచిది కాదని ఎంపీ బైరెడ్డి శబరి అన్నారు. నంద్యాలలో నిన్న జరిగిన నిరసన ర్యాలీ వాటిలో రెచ్చగొట్టే ప్రసంగాలను టీడీపీ, జనసేన, బీజేపీ అధిష్టానాల దృష్టికి ఎంపీగా తాను తీసుకుని వెళతారని ప్రభుత్వపరంగా కూడా చట్టం తనపనితాను చేసుకుని పోతుందన్నారు. నంద్యాల ప్రజల మధ్య ఉన్న మంచి వాతావరణంను అన్ని మతాల పెద్దలను, మత, కులసంఘాల కాపాడాలని మత సామరస్యం అందరి బాధ్యత అని ఎంపీ బైరెడ్డి కోరారు.

సూర్య



## వైభవంగా శ్రీ లక్ష్మీ నరసింహస్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం



స్వామి అమ్మవార్లకు ఉభయదాతలుగా కళ్యాణంలో పాల్గొన్న దంపతులు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** అహోబిలం శ్రీలక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు పురస్కరించుకుని పట్టణంలోని రెవెన్యూ క్వార్టర్స్‌లో హిందూ అన్నదానసత్రం ఆధ్వర్యంలో ఉదయం 10గంటలకు శ్రీలక్ష్మీ నరసింహస్వామి అమ్మవార్ల కల్యాణోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. స్వామి అమ్మవార్లకు అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. వేద మంత్రోచ్చారణలతో స్వామి అమ్మవార్లకు కల్యాణం చేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు.



## ఆకస్మీకంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

### హొళగుంద,ఆలూరు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ



పోలీస్ స్టేషన్‌లో రికార్డును పరిశీస్తున్న ఎస్పీ

**హొళగుంద,మేజర్‌న్యూస్ :** హొళగుంద,ఆలూరు పోలీస్ స్టేషన్‌ను కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మంగళవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు.పోలీస్ స్టేషన్‌లో రికార్డులను పరిశీలించారు.గదులను తనిఖీ చేశారు.పోలీసు సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. కర్ణాటక సరిహద్దులో ఉన్న మార్లమడికి చెక్ పోస్టును తనిఖి చేశారు.ఈ సందర్భంగా ఆయన హొళగుందలో విలేకరులతో మాట్లాడారు.నేను కర్ణాటక ప్రాంతం దారవాడ వాసినని అంటు తెలుగుతో పాటు కన్నడ బాషలో కూడా మాట్లాడారు.హొళగుందకు కార్ణటక ప్రాంతం ఎంత దూరంలో ఉందని మీకు కన్నడ బాష వచ్చానని విలేకరులను అడిగారు.జిల్లాలో లా అండ్ ఆర్డర్ బాగనే ఉందని ఏదైన సమస్యలు,విషయాలు ఉంటేనా దృష్టికి తీసుకు రావాలని చెప్పిన వ్యక్తి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.పోలీసులు ప్రజలతో సన్నిహిత బావంతో మెలగాలని,పోలీసు స్టేషన్‌కు వచ్చిన బాధితుల పట్ల మర్యాదగా వ్యవహరించాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై దృష్టి సారించాలన్నారు. నేరాలను అదుపు చేయాలని సూచించారు .సైబర్ నేరగాళ్ళతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.రకరకాల ఆశలను చూపించి మోసం చేస్తుంటారని వారి బారిన పడద్దోన్నారు.యువకులకు,విద్యార్థులకు,ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పిసున్నట్లు చెప్పారు.మార్లమడికి మార్గంలో కర్ణాటక ప్రాంతాలకు అక్రమ రవాణాను ఆరికట్టాలని పోలీసు అధికారులుకు ఆదేశించారు. ఆలూరు సిఐ వెంకటచలపతి,ఎస్ఐ బాలనరసింహులు,పోలీసు సిబ్బంది పాల్గోన్నారు.



పోలీస్ స్టేషన్‌లో గదులను తనిఖీ చేస్తున్న ఎస్పీ

## వార్షికోత్సవ వేడుకలకు హైకోర్టు జడ్జిలను ఆహ్వానించిన జిల్లా న్యాయవాదులు



హైకోర్టు జడ్జిలకు ఆహ్వాన పత్రికను అందచేస్తున్న న్యాయవాదులు

**కల్లూరు, మేజర్ న్యూస్ :** ఈ నెల 22న జరగబోయే కర్నూలు జిల్లా బార్ అసోసియేషన్ వార్షికోత్సవ వేడుకలకు హైకోర్టు జడ్డిలు భానుమతి,శ్రీనివాసరెడ్డి, హరినాథ్‌లను ఆహ్వానించినట్లు జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కృష్ణమూర్తి, రవికాంత్ ప్రసాద్,హైకోర్టు బెంచ్ సాధన సమితి కన్వీనర్ కపిలేశ్వరయ్యలు తెలిపారు. మంగళవారం విజయ వాడలో హైకోర్టు జడ్జిలను కలిసి ఆహ్వాన పత్రికలను అందచేశారు. అలాగే జిల్లాలోని వివిధ బార్ అసోసి యేషన్స్‌కు చెందిన సీనియర్, జూనియర్ న్యాయయవా దులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి ఆలయానికి రూ.25లక్షల 93వేల ఆదాయం



**బనగానపల్లెరూరల్,న్యూస్:** నందవరం చౌడేశ్వరీ దేవి అమ్మవారి దేవస్థానం నందు మంగళవారంనాడు హుండీ లెక్కింపును నిర్వహించడం జరిగింది. భక్తులు కానుకల ద్వార అందించిన మొత్తం 25లక్షల93వేల789 రూపాయలు వీటితోపాటు బంగారు వస్తువులు 37 గ్రాముల 250మిల్లీ గ్రాములు, వెండి వస్తువులు 1కేజి500 గ్రాములు భక్తులు కానుకల రూపంలో అమ్మవారికి అందించారని అసిస్టెంట్ కమీషనర్ మరియు కార్యనిర్వహణ అధికారిని కామేశ్వరమ్మ తెలిపారు. ఈ హుండీ లెక్కింపును దేవాదాయశాఖ తనిఖీ అధికారి హరిచంద్రా రెడ్డి, ఆలయ అర్చకులు నందవరం గ్రామీణ బ్యాంకు క్యాషియర్ హర్షప్రవీన్ , ఆళ్లగడ్డ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## రాయలసీమ పట్ల ఎన్‌డిఏ ప్రభుత్వం వివక్ష వీడాలి

– బొజ్జ దశరథ రామిరెడ్డి



**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** రాయలసీమ పట్ల ఎన్‌డిఏ ప్రభుత్వం వివక్ష వీడాలని రాయలసీమ సాగునీటి సాధనా సమితి అధక్షులు బొజ్జ దశరథ రామిరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక రామకృష్ణా డిగ్రీ కళాశాల మినీ ఆడిటోరియంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమ సమగ్రాభివృద్ధికై పాలకులపై ఒత్తిడి పెంచే దిశగా కార్యక్రమం చేపట్టాలని అన్నారు. సిద్ధేశ్వరం అలుగు 9వ వార్షికోత్సవాన్ని మే 31న ఘనంగా నిర్వహించుకోవాలని అన్నారు. కృష్ణా నది యాజమాన్య బోర్డు కార్యాలయం కర్నూలులో ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రాంతీయ పరిశోధనా స్థానం నుంచి కలెక్టరేట్ కార్యాలయం తక్షణమే తొలగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని సుమారు 18 మండలాల ప్రజా ప్రతినిధులు, కార్యవర్గ సభ్యులు, రాయలసీమ సాగునీటి సాధనా సమితి ఉపాధ్యక్షులు వైఎన్ రెడ్డి, పాల్గొన్నారు.

## వైకాపాను బలపరుస్తాం.. వైసీపీ నాయకులు



**ఎమ్మిగనూరు మేజర్ న్యూస్ ప్రతినిధి :** ఎమ్మిగనూరు నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి పార్టీని బలపరిచేందుకు అన్ని విధాల ముందుకు పోదామని వైయస్ఆర్ సీపీ రాష్ట్ర మేధావుల ఫోరం సంయుక్త కార్యదర్శి కె.ఆర్ లక్ష్మీకాంత్ రెడ్డి, వైయస్ఆర్ సీపీ రాష్ట్ర బీసీ సంయుక్త కార్యదర్శిలు జి. విరుపాక్ష రెడ్డిలు పిలుపు నిచ్చారు. మంగళవారం వీరిరువురిని నందవరం మండల కన్వీనర్ జే.శివారెడ్డి గౌడ్ ,నియోజకవర్గ రైతు విభాగ అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి,,కె.ఆర్.రామకోటిశ్వర్ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి,చేనేత జిల్లా అధ్యక్షులు యం.కె శివ ప్రసాద్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు,వెంకటాపురం బజారి వారినీ సన్మానించి కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి ,మాజీ ఎంపీ ఎమ్మిగనూరు వైయస్సార్ సమన్వయకర్త బుట్టా రేణుక లు మాపై పెట్టిన నమ్మకాన్ని వ.మ్ము చేయమన్నారు అలాగే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు 2029 ఎన్నికల్లో మరోసారి జగన్ ముఖ్యమంత్రి చేసుకోవాలన్న సంకల్పంతో ముందుకు పోవడం జరుగుతుందన్నారు .ఈ కార్యక్రమంలో గడ్డం అంజి,గురవయ్య మాభాష,ఆర్.యస్ బాష, పి.షేక్ సాహెబ్, పెద్ద ఈరన్న ,చంద్రబాబు, నల్లారెడ్డి, స్వామిదాసు, ప్రభుదాసు,బాలకృష్ణ వీరేష్, బతకన్న,చిన్నఈరన్న, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జంబులా పరమేశ్వరీ దేవి బోనాల పండుగలో ఎన్‌ఎండి.ఫిరోజ్



ఆలయ బోనాల పండుగ ఉత్సవంలో పాల్గొన్న ఎన్ఎండి ఫిరోజ్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల 14వ వార్డు సరస్వతీనగర్‌లోని బుడగ జంగాల కాలనీ సుద్దులపేటలో గల జంబులాపరమేశ్వరీ దేవి దేవస్థానంలో నిర్వహించిన బోనాల పండుగ మహోత్సవ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు. బుడగజంగాల నాయకులు ఫిరోజకు స్వాగతం పలికారు. ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ జంబులా పరమేశ్వరీ దేవి బోనాల పండుగ మహోత్సవంలో సంబరాలు చేసుకోవడం సంతోషించదగ్గ విషయమన్నారు. న్యాయవాది ఖలీల్, సుధాకర్, అంకాలు, బుగ్గరాముడు, శంకర్, గోవిందు, పాల్గొన్నారు.

## భయాందోళన వద్దు... ప్రశాంతంగా పరీక్షలు రాయండి



పరీక్ష సామాగ్రిని పంపిణీ చేస్తున్న జవహార్ నాయక్

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** పది పరీక్షలు అంటేనే విద్యార్థులు అతృత, ఆందోళన, ఒత్తిడితో భయాందోళనకు గురవుతూ సరిగా పరీక్ష రాయలేరని, భయాందోళన వదిలేసి ప్రశాంతంగా పరీక్షలు రాయాలని గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు జవహార్ నాయక్ విద్యార్థులకు సూచించారు. మంగళవారం పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ వసతి గృహంలో పదవ తరగతి విద్యార్థులు పరీక్షలపై తగు సూచనలు, సలహాలు ఇస్తు పరీక్షకు అవసరమైన సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జవహార్ నాయక్ మాట్లాడుతూ ఇష్టంతో కష్టపడుతూ కృషి పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని అన్నారు. పరీక్షలు అంటేనే విద్యార్థులు భయాందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్ష రాయాలన్నారు. పరీక్షరాయు గదిలోకి వెళ్ళిన వెంటనే భయాన్ని వదిలేసి ప్రశ్నాపత్రాన్ని ఒకటి రెండు సార్లు క్షుణ్ణంగా చదివి వచ్చిన ప్రశ్నలకు మొదటి సమాధానం రాయాలే కాని భయభ్రాంతులకు గురికావొద్దన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోని పది పరీక్షల్లో వందశాతం ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులు పేరు తేవాలని పలు సూచనలు సలహాలు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ బాలాజీ నాయక్, మురళీ నాయక్, రమేష్ నాయక్, పుల్లన్న, నాగరాజు నాయక్, ఈశ్వర్ నాయక్, కృష్ణయ్య, హనుమంతు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కంభదహాల్‌లో త్రాగునీటి సమస్య పరిష్కరించండి..

**'గ్రామంలో ఉన్న ఉప్పు నీటి బోర్ల దగ్గర మినీ ట్యాంకులు ఏర్పాటు చేయండి**

**సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజకు వినతిపత్రం అందజేత**



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల పరిధిలోని కంభళదహాల్ గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని అందు వల్ల వెంటనే తాగునీటి సమస్య పరిష్కారానికి చోరవ చూపించాలని మంగళవారం రాయలసీమ అభ్యుదయ విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ కు వినతిపత్రం అందజేసినట్లు విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్ష. కార్యదర్శులు. ఖాజా. కృష్ణ మంగళవారం విలేకరులకు విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే పెద్దకడబూరు మండలం కంభదహాల్ గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని వేసవి సమీపించడంతో ఉన్న బోర్లు లోభూగర్భ జలాలు అడుగంటి పోవడంతో బోర్లు పూర్తిగా ఎండిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే స్థానిక ఎంపీడీవో, ఈఓఆర్డీ, గ్రామ పంచాయతీ సెక్రటరీలకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోవడంలేదని వారు తెలిపారు. ముఖ్యంగా గ్రామంలోఉన్న కొన్ని ఉప్పు నీటి బోర్ల దగ్గర మినీ నీటి గుమ్మిలు ఏర్పాటు చేసి కొత్త బోర్లు వేయించి గ్రామ ప్రజల దాహార్తిని తీర్చాలని వారు కోరారు.

# రీ సర్వేలో ఎలాంటి తప్పులు జరగకూడదు ..ఆర్డీవో నాగజ్యోతి

**పాములపాడు మేజర్ న్యూస్ :** ప్రస్తుతం జరుగుతున్న రీ సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా చేయాలని ఆత్మకూరు ఆర్డీవో నాగజ్యోతి అన్నారు మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో పైలెట్ ప్రాజెక్టు కింద మండలంలోని కంబాలపల్లె గ్రామంలో చేపట్టిన రీ సర్వే నో పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ రి సర్వే బృందం ద్వారా లాప్టాప్ మ్యాప్ తదితర వాటినే ఆమె పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో 322 మంది రైతులు ఖాతాలు ఉన్నాయని వారందరికీ నోటీ



సులు పంపించడం జరిగిందన్నారు. ఇప్పటికే క్షేత్రస్థాయిలో భూములలో రి సర్వే ముగిసింది అన్నారు ఇంకా రికార్డులలో నమోదు చేస్తున్నామని జాయింట్ ఎల్ పి ఎం కు సంబంధించి జిల్లా కలెక్టర్ నుంచి వచ్చే ఉత్తర్వులు మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు గతంలో ఐదు గ్రామాలు రీ సర్వే చేపట్టామని రెవెన్యూ సదస్సు రీ సర్వే జిపిఆర్ఎస్ నేషనల్ హైవే అప్డేట్ తదితర వాటిపై అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి నిర్ధారణ చేయాలని ఒక్కసారి నిర్ధారించిన తర్వాత ఎక్కడికి వెళ్లినా ఒకటే ఫలితం ఉండాలని సూచించారు సమస్యలపై ప్రజలకు అర్ధమయ్యేలా వివరించాలని తెలిపారు. తహసిల్దార్ సుభద్రమ్మ డిప్యూటీ తహసిల్దార్ పటాన్ బాబు రీ సర్వే తహసిల్దార్ సుప్రియ డి ఐ ఉమాపతి సర్వేయర్ కరిముల్లా సిబ్బంది పాల్గొన్నారు.

# ఈ పంట నమోదుపై అభ్యంతరాలు తెలపండి

**దొర్నిపాడుమేజర్,న్యూస్‌:** ఈ పంట నమోదుపై ఏమైనా అభ్యంతరాలు ఉన్న రైతులు రైతు సేవా కేంద్రాలకు వెళ్లి తమ ఈ పంట వివరాలను సరిచూసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని ప్రమీళ రైతులకు సూచించారు. మంగళవారం మండల కేంద్రమైన దొర్నిపాడు, అర్జునాపురం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎ.ఒ ప్రమీళ మాట్లాడుతూ సామాజిక తనిఖీలో భాగంగా రబి ఈ పంట నమోదు చేసుకున్న రైతులు ఈ పంట వివరాలు సరిచూసుకొని ఏమైనా అభ్యంతరాలు ఉన్న రైతులు వ్యవసాయ అధికారులకు తెలియజేయాలని ఆమె సూచించారు. రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా మిశ్రమ పంటలు సాగు చేయాలని రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రీయ ఎరువులు వాడాలని ప్రకృతి వ్యవసాయంపై రైతులు మొగ్గుచూపాలని రైతులకు సూచించారు. మండల వ్యవసాయ అధికారిని ప్రమీళ, వ్యవసాయ శాఖ సిబ్బంది , రైతులు పాల్గొన్నారు.




# అసెంబ్లీలో ఎమ్మెల్యే బీవీ అన్ని వర్గాల సమస్యలను ప్రస్తావించారు

**ఎమ్మిగనూరు అభివృద్ధి కోసం బీవీ నిరంతరం రాష్ట్ర మంత్రులను కలుస్తూ నిధులు తెస్తున్నారు**

**టిడిపి నాయకురాలు విజయలక్ష్మి**

**ప్రజలకు ఉపయోగంలేని సంఘాల పేరుతో బీవీపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోబోమని హెచ్చరిక**

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్:** ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని అన్ని వర్గాల సమస్యలపై కులమతాల కతీతంగా అసెంబ్లీలో ప్రస్తావించి ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వరరెడ్డి ప్రజల మన్ననలు పొందారని టిడిపి నాయకురాలు విజయలక్ష్మి అన్నారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ప్రజా సమస్యల పట్ల నిరంతరం శ్రమిస్తున్న ఒకే ఒక్క నాయకుడు ఎమ్మెల్యే బీవీఒక్కరేనన్నారు. ఆదరణ, ఆప్యాయతలో తండ్రికి తగ్గ తనయుడిగా ప్రజా పాలన కొనసాగిస్తూ ఎమ్మిగనూరులో అభివృద్ధి అంటే ఏంటో బీవీ తన మార్క్ ను చూపిస్తున్నారని తెలిపారు. ఎమ్మిగనూరు నియోజకవర్గమే కాకుండా పశ్చిమ కరువు ప్రాంతమైన రాయలసీమ ప్రాంతంలో



టిడిపి నాయకురాలు విజయలక్ష్మి

సాగు, త్రాగు నీటి ప్రాజెక్టులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై బీవీ గళమెత్తారని ఆమె గుర్తు చేశారు. అంతేకాకుండా ఎమ్మిగనూరు నియోజకవర్గ అభివృద్ధి గురించి ప్రధానంగా చేనేతల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళడం జరిగిందన్నారు. ఎమ్మిగనూరు చరిత్రలో ఆనాడు పద్మశ్రీ మాచాని సోమప్ప.. ఈనాడు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి ఎమ్మిగనూరు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయేలా ఎమ్మిగనూరు అభివృద్ధికి ఎంతగానో బీవీ కృషి చేస్తున్నారని వ్యాఖ్యానించారు. అలాంటి నాయకుడిని ప్రజలకు ఉపయోగంలేని సంఘాల పేరుతో కొంతమంది పనిగట్టుకుని విమర్శిస్తున్నారని మండిపడ్డారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన దళితులపై దాడులు, డోర్ డెలివరీ హత్యలు జరినప్పుడు ఈ దళిత సంఘం నాయకులు ఎక్కడికి వెళ్లారు?అనిసూటిగా ప్రశ్నించారు. పట్టణంలో అభివృద్ధిని కుళ్ళుతో కాకుండా తమ కళ్ళతో చూడాలన్నారు. నూతన సీసీ రోడ్లు, పట్టణ సుందరీకరణ, పరిశుభ్రత, పచ్చదనం, ఇరవై నాలుగు గంటలపాటు త్రాగునీరును అందించి ఎమ్మిగనూరు పట్టణాన్ని బీవీ ఎంత అభివృద్ధి చేశారో వారికే తెలుస్తుంది అన్నారు. ప్రజా సమస్యలతో పాటు ఎస్సీ విద్యార్థుల సంక్షేమ హాస్టల్ భవనం, అలాగే కోర్టు భవన నిర్మాణాల కోసం ఎప్పటికప్పుడు రాష్ట్ర మంత్రులను కలుస్తూ నిధులను రాబట్టడం ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డికే దక్కిందన్నారు. కేవలం పబ్లిసిటీ కోసం తప్పుడు సంఘాలను అడ్డం పెట్టుకుని ఎమ్మెల్యే బీవీపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే టిడిపి శ్రేణులు ఊరుకునే ప్రసక్తే లేదని విజయలక్ష్మి హెచ్చరించారు.

## పీఎస్ లను సర్వే విధుల నుండి తప్పించాలి

**-: ఎంపీడీవో కు పంచాయతీ కార్యదర్శుల వినతి**

**నందికొట్కూర్ రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టిన సర్వేల పని భారం నుండి తప్పించాలని పంచాయతీ కార్యదర్శులు అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సుబ్రహ్మణ్య శర్మ, ఈవో ఆర్ డి రంగనాయకులకు పంచాయతీ కార్యదర్శుల సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన సర్వేల వల్ల తమ పనులను సకాలంలో పూర్తి చేయలేకపోతున్నామని తమ బాధ్యతలు నుండి తప్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అల్లూరు ,దామగట్ల ,బొల్లవరం కార్యదర్శులు చంద్రశేఖర్, రహీం ,నూర్ భాషా తో పాటు వివిధ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## చనిపోయిన కోళ్లను, చికెన్ వ్యర్థ పదార్థాలను ఎక్కడపడితే అక్కడ పడవేస్తున్నారు

**సంబంధిత అధికారులు చికెన్ సెంటర్‌ల పై చర్యలు తీసుకోవాలి**



చికెన్ వ్యర్థ పదార్థాలు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:** పట్టణంలోని కొంత మంది చికెన్ సెంటర్లు ధనార్జనే ధ్యేయంగా పని చేస్తూ ప్రజలఆరోగ్యాలతోచెలగాట మాడు తున్నారని పలువురుఆరోపిస్తున్నారు. చనిపోయిన కోళ్లను,వ్యర్థ పదార్థాలను బహిరంగంగా పడవేస్తున్నారని వారు తెలపడం జరిగింది. బాచా పురం-నల్లవాగు పల్లె మధ్య ఉన్న కల్వర్టు దగ్గర పడవేస్తున్నారని వారన్నారు. ఎక్కడైనా చనిపోయిన కోళ్లను, వ్యర్థ పదార్థాలను గొయ్యి తీసి లోపల వేసి కప్పి పెడతారని అలా కాకుండా బహిరంగంగా రోడ్డు పక్కన పడేసి వెళ్లడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే కోళ్ల ద్వారా వచ్చే బర్డ్ ఫ్లూ వ్యాధితోప్రజలు ఆందోళనచెందుతుంటేస్థానికంగా ఉండే కొంతమంది చికెన్ షాప్ యజమానులు మాత్రం ప్రజల ఆరోగ్యాలను గాలికొదిలేసి ధనార్ధనే ధ్యేయంగా వ్యవహరిస్తున్నారని తెదేపా నాయకులు హనుమంత రెడ్డి ,మెట్ల భాస్కర్ తదితరులు ఆరోపించారు. సంబంధిత మున్సిపాలిటీ అధికారులు చనిపోయిన కోళ్ళు, వ్యర్థ పదార్థాలను బయటపడేసే చికెన్ సెంటర్లపై చర్య తీసుకోవాలని వారు కోరారు.

# సాంకేతిక పరిజ్ఞానం ఒక అద్భుతం

**ఎమ్మిగనూరు టౌన్,మేజర్‌న్యూస్ :** ఫ్యాషన్ అంటే ఇకపై దుస్తుల గురించే కాదు.. సాంకేతిక ఆవిష్కరణలకు నాంది అని బోన్లి వ్యవస్థాపకులు, డిజైనర్ అక్షత్ బన్సల్ అభిప్రాయపడ్డారు. ఫ్యాషన్, టెక్నాలజీ మరియు ఎంటర్‌టైన్‌మెంట్ ఈ యొక్క భవిష్యత్తు కలయికతో వైజాగ్లో ప్రశాంతంగా మార్చినట్లు తెలిపారు. ఎల్లప్పుడూ సృజనాత్మక సరి హద్దులు అధిగమించడం ఫ్యాషన్ను ఒక కళారూపంగా పునర్వచించడం గురించి బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ జరుగు తుందని ఫెర్నాడ్ రికార్డ్ ఇండియా చీఫ్ మార్కెటింగ్ అధికారి, గ్లోబల్ బిజినెస్ డెవలప్మెంట్ హెడ్ కార్తీక్ మోహేంద్ర పేర్కొన్నారు. ఇందులో అద్భుతమైన కలెక్షన్, దాని వినూత్నమైన సాంకేతిక పరిజ్ఞానం ఒక అద్భుతమని అభివర్ణించారు. ఫ్యాషన్ అనుభవాల భవిష్యత్తును రూపొందించడానికి తాము కట్టుబడి ఉన్నామని ఎఫ్డిసిఐ చైర్మన్, సునీల్ సేథి వెల్లడించారు.

## సబ్సిడీతో వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు-మండల వ్యవసాయ అధికారి



రైతులతో మాట్లాడుతున్న ఏఓ.మల్లేష్ కుమార్

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సబ్సిడీ ద్వారా వ్యవసాయం త్రికరణ పనిముట్లను అందించనుందని ఏఓ మల్లేష్ కుమార్ తెలిపారు. మంగళవారం మండలంలోని మండల వ్యవసాయ కేంద్రం నందు పోలం పిలుస్తుంది కార్యక్రమం ద్వారా ఏఓ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆదేశాల మేరకు వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు 50% సబ్సిడీ ద్వారా ట్రాక్టర్ సంబంధించిన వ్యవసాయ యాంత్రికరణ పనిముట్లు,తైవాన్ స్ప్రేయర్లు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. అందుకు రైతులు తమ గ్రామంలోని రైతు సేవాకేంద్రల నందు ఈ పంట నమోదు క్రమం తప్పకుండా చేయించుకునే వారై ఉండాలని, అటువంటి రైతులు అర్హులని తెలియజేశారు. అదేవిధంగా రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ త్వరగా పూర్తి చేసుకోవాలని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది మరియు విఏఏలు ఆసిఫ్, ప్రవీణ్ కుమార్ మరియు రైతు సోదరులు పాల్గొన్నారు.

## గుండ్ల మల్లాపురంలో శ్రీ సుంకులమ్మ అమ్మవారి ఉత్సవం



**కృష్ణగిరి,మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని గుండ్ల మల్లాపురం గ్రామంలో వెలిసిన శ్రీ సుంకులమ్మ వారి ఉత్సవం వైభవంగా నిర్వహించారు. సోమవారం నాడు అమ్మవారికి ప్రత్యేక పూజలు నైవేద్యాలు సమర్పించారు. మంగళవారం నాడు ఉదయం నుండి భక్తాదులు అమ్మవారికి పెద్ద ఎత్తున బోనాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

**గోనెగండ్ల, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని గంజహళ్లి గ్రామం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మునిస్వామి అనే వ్యక్తికి తీవ్రగాయాలయినట్లు సీఐ గంగాధర్ తెలిపారు. గోనెగండ్లకు చెందిన ము నిస్వామి పెంయింట్ పని జీవనం సాగించే వాడు. అయితే బైలుప్పల గ్రామంలో పెయింట్ పని ముగించుకొని సాయంత్రం గోనెగండ్లకు తన ద్విచక్ర వాహనంలో వస్తుండగా వెనక వైపు నుంచి బైలుప్పల గ్రామానికి చెందిన వేణుగోపాలరెడ్డి అనే వ్యక్తి అతి వేగంగా ద్విచక్రవాహనలో వచ్చి ఢీ కొట్టడంతో మునిస్వామికి ఎగిరి రోడ్డు పై పడ్డాడు. దీంతో చేతులకు, కాళ్లకు తీవ్రగాయాలయ్యాయి. కుడికాలు విరిగింది. ప్రమాదస్థలంలో ఉన్న కొందరు వ్యక్తులు మునిస్వామి కుటుంబసభ్యులకు ఫోన్ చేసి విషయం తెలిపారు. చికిత్స నిమితం ఎవి్మగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాగా మెరుగైన వైద్య సేవల కోసం కర్నూలు ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. కుటుంబసభ్యులు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు. నమోదు చేసుకున్నట్లు సీఐ తెలిపారు.

# నేడు వాహనాల వేలంపాట

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** మద్యం తరలిస్తూ వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు బుధవారం వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ సిఐ చంద్రహాస్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. వేలంపాటలో పాల్గొనదలచిన వారు దరవాత్తు సొమ్ము, ఆధార్ కార్డుతో బుధవారం ఉదయం 9గంటలకు పాత కంట్రోల్ రూం వద్దనున్న ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ వద్దకు రావాలన్నారు. సొమ్ము చెల్లించిన వారికి మాత్రమే వేలంపాటలో పాల్గొనే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు.

# రేషన్ కార్డుదారులకు అందని రేషన్..?

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల పరిధిలోని ముచ్చిగేరి గ్రామంలోని 7వ రేషన్ షాపు డీలర్ కార్డు వినియోగ దారులకురేషన్‌తో పాటు నిత్యావసర సరకులు చెక్కర. జోన్నలు. కందిపప్పు సక్రమంగా పంపిణీ చేయడం లేదని రేషన్ కార్డువినియోగ దారులు ఆవేదనవ్యక్తం పరస్తున్నారు.ముఖ్యంగా 7వ రేషన్ షాపుకు సూమారుగా 80 క్వింటాళ్ళ వరకు బియ్యం వస్తున్నాయని తెలిపారు. అయితే ఈషాపు గ్రామానికి కొంత దూరంలో ఉన్నందున అక్కడకు వెళ్లి సరుకులు తెచ్చుకో వాలంటే తమకు చాలా ఇబ్బంది కరంగా మారిందని వారు తెలిపారు. డీలర్ రేషన్ షాపును సరియైన వేళలకు తెరచు కోవడంలేదని కార్డుదారులు అంటున్నారు.అంతేకాకుండా డీలర్ చెక్కర ప్రభుత్వం నిర్ణయించే ధర కన్న అధికంగా వినియోగ దారుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నాడని రేషన్ కార్డుదారులు తెలిపారు. అలాగే రేషన్ షాపును గ్రామంలోనే చౌకడిపో దుకాణంను ఏర్పాటు చేయాలని. అలాగే నిత్యావసర సరుకులను ప్రతి కార్డు దారునుకు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని పలువురు కార్డు దారులు స్థానిక మండల తాహశీల్దారు ఎంఆర్ఐ జెర్మియాను కోరారు.

## గ్రామీణ ప్రాంతాల్లో 20వ తేదీ వరకు విద్యుత్ అంతరాయం

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** 220 కెవి నిర్వహణ కారణంగా ఈ నెల 11 తేదీ నుండి 20వ తేదీ వరకు గ్రామీణ ప్రాంతంలో త్రీఫేస్ లో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఏఈ ప్రసన్న ఆంజనేయులు సోమవారం తెలిపారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామీణ ప్రజల సహకరించాలని ఆయన కోరారు.

# అద్దెలు చెల్లించని దుకాణాలకు తాళాలు..!



దుకాణానికి తాళం వేస్తున్న దృశ్యం

**ఎమ్మిగనూరు , మేజర్ న్యూస్ ప్రతినిధి :** మున్సిపాలిటీకి సంబంధించిన దుకాణాలను లీజుకు తీసుకుని నెలసరి అద్దెలు చెల్లించని లీజుదారులపై అధికారులు కొరడా ఝులిపించారు. పెండింగ్ లో ఉన్న అద్దెలను చెల్లించాలని ఇటీవల నోటీసులు జారీ చేసినా లీజుదారుల నుండి ఎలాంటి స్పందన లేదు. దీంతో మున్సిపల్ కమిషనర్ గంగి రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం రెవెన్యూ ఆఫీసర్ అస్లామ్ భాష ఆధ్వర్యంలో అద్దెలు చెల్లించని పట్టణంలోని పలు దుకాణాలకు తాళాలు వేశారు. తక్షణమే పెండింగ్ అద్దెలను లీజుదారులు చెల్లించాలని, లేనిపక్షంలో మిగితా దుకాణాలకు కూడా తాళాలు వేస్తామని రెవెన్యూ ఆఫీసర్ హెచ్చరించారు.

# ఫ్యాక్షన్ పికెట్లు ఆకస్మిక తనిఖీ



నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ మంద జావళి ఆల్ఫోన్స్

**గడివేముల మేజర్ న్యూస్:** మండలంలోని పెసరవాయి గ్రామం లో పోలీస్ ఫ్యాక్షన్ పికెట్ ను మంగళవారం నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ మంద జావళి ఆల్ఫోన్స్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలోని పరిస్థితులపై సిబ్బందిని అడిగి తెలుసుకుని నిరంతరం అప్రమత్తంగా ఉండాలని పోలీస్ సిబ్బందిని హెచ్చరించారు, గ్రామంలో సీసీ కెమెరాలు పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఎవరైనా కొత్త వ్యక్తులు గ్రామంలోకి వచ్చిన వారిపై నిఘా ఉంచాలని, గ్రామంలో అల్లర్లు గొడవలు జరగకుండా అప్రమత్తంగా ఉంటూ ఏదైనా అనుకోని సంఘటన జరిగినప్పుడు పోలీస్ ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని, గ్రామంలో ఫుట్ పెట్రోలింగ్ చేస్తూ గ్రామ పరిస్థితులను అంచనా వేస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు తీసుకోవాలని నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దేవాదాయ శాఖ ఈఓ అవినీతిపై విచారణ జరపాలి



**నందికొట్కూరు మేజర్ న్యూస్ :** నందికొట్కూరు పట్టణం లోని సుంకుల పరమేశ్వరి దేవస్థానానికి సంబంధించిన షాపులకు బహిరంగ వేలం నిర్వహించకుండా పాతవారితోనే లోపాయి కారి ఒప్పందం కుదుర్చుకొని వారికే రెన్యువల్ చేశారని దీనికి ఈఓ వెంకటరమణ కారణమని హిందూ సంఘాల జేఏసీ నాయకులు ఆరోపించారు. ఈఓ చర్యకు నిరసనగా నందికొట్కూరు పట్టణంలోని హిందూ సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఈవో వెంకటరమణ అవినీతికి పాల్పడి లక్షల రూపాయల కాజేసారని ఆరోపించారు. వెంటనే ఆయనను శాశ్వతంగా విధుల నుంచి తొలగించాలని, ఆయన చేసిన అక్రమాలపై సిఐడి విచారణ జరిపించి కాజేసిన సొమ్ముని వెంటనే రికవరీ చేయాలని డిమాండ్ చేశారు.

# రావూస్ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు




**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని పట్టణ ఏస్ఐ ఎస్.కిష్టప్ప అన్నారు. స్థానిక రావూస్ డిగ్రీ కళాశాలలో సీఈఓ తిరుమలరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు మంగళవారం సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ మొబైల్ ద్వారానే 80 శాతం సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు. పెరుగుతున్న సాంకేతికతను ఆసరాగా చేసుకుని సైబర్ నేరాలకు కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారని విద్యార్థులు అవగాహన పెంచుకొని ఇటువంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చుట్టూ ఉన్న సమాజాన్ని కూడా జాగృతం చేయాలన్నారు. ముందుగా సైబర్ నేరగాళ్లు ఆన్లైన్,కొరియర్,స్టాక్ మార్కెట్స్ రంగాలలోనే గాక వివిధ జాబ్ సదుపాయాల గురించి మోసపూరితమైన కాల్ చేసి మిమ్మల్ని తప్పు దోవ పట్టిస్తూ ఉంటారు. కావున వారు చెప్పే మాయమాటలు నమ్మి ఆధార్ నెంబర్, అకౌంట్‌నెంబర్,పాన్ కార్డు నెంబర్, మీ వ్యక్తిగత బయోడేటా పొరపాటునవారికి సమాచారమందిస్తే మోసపోయే ప్రమాదముందని కావున ప్రతి విద్యార్థి గమనించి ఇటువంటి సైబర్ నేరగాళ్లకు ఎటువంటి వ్యక్తిగత విషయాలు తెలియజేయకూడదని అంతేగాక అపరిచిత మనుషులను నమ్మకూడదని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఒకవేళ సైబర్ నేరగాళ్ల చేతిలోమోసపోతే 1930 టోల్‌ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి మీ వివరాలు పూర్తిగా తెలియజేస్తే వారిపై తగు చర్యలు తీసుకునిచట్టపరంగా శిక్షిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా కానిస్టేబుల్ షకీరా పర్వీన్, కళాశాల ప్రిన్సిపల్ ఇర్ఫాన్, ప్రోగ్రామ్ ఇన్చార్జి విజయ్ కుమార్, స్క్రిప్ రైటర్ పాల్ రాజ్, సీనియర్ అధ్యాపకులు వెంకటేశ్వర్లు, రామకృష్ణ,గోరంట్ల, మనోవెంకట్, అన్నపూర్ణ, నరసింహులు, ధనుంజయ,గోవిందులతోపాటువిద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# పిల్లల రక్షణ మరియు లైంగిక నేరాలపై అవగాహన

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** స్థానిక పడకండ్ల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో మంగళవారం ఆళ్లగడ్డ అయిదవ జిల్లా అదనపు న్యాయమూర్తి ఆర్ వివిఎస్ మురళీకృష్ణ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పిల్లల యొక్క రక్షణ, మరియు లైంగిక నేరాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.సమాజంలో అనేక లైంగిక దాడులు జరుగుతున్నాయని అలాంటి వాటిని ముందే పసిగట్టి తల్లిదండ్రులు గురువులు లేదా పోలీస్ అధికారులకు తక్షణమే తెలియజేయాలి అన్నారు. గుర్తు తెలియని వ్యక్తుల వద్ద చొరవగా ఉండకూడదు అన్నారు. లైంగిక వేధింపులకు పాల్పడే వారికి కఠిన శిక్షలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి గోపాల్ రెడ్డి, ప్యానల్ లాయర్ షాహినా బేగం, న్యాయవాదులు సుబ్బయ్య, మోహన్, జూనియర్ న్యాయవాదులు, కళాశాల ప్రిన్సిపల్ , అధ్యాపక బృందం, అంగన్వాడీలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.




అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఐదవ అదనపు జిల్లా న్యాయమూర్తి మురళీకృష్ణ

# పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ



**పాములపాడు మేజర్ న్యూస్ :** పాములపాడు మండల పరిధిలోని వేం పెంట చెలిమిల్ల గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆధార్ కార్డు పొలం పాస్ బుక్ తీసుకొని వెళ్లి రైతు సేవా కేంద్రంలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని కోరారు రైతులు రసాయనిక ఎరువులు ఎక్కువ వేయకుండా పంట పొలాలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు కొందరు సి ఆర్ పి గన జీవనమృతం, వంటి మందులు తయారు చేస్తున్నారంటే కావాల్సినవారు మండల వ్యవసాయ అధికారికి సంప్రదించి తీసుకోవాలన్నారు. ఆత్మకూరు డివిజన్ వ్యవసాయ అధికారి ఆంజనేయ, మండల వ్యవసాయ అధికారి పనిశ్వర్ రెడ్డి, ఏ ఈ ఓ మద్దిలేటి, సిబ్బంది గాయత్రి, శ్రీవాణి, మధు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు గ్లకోమాపై అవగాహన

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :**




కరపత్రాలు ఆవిష్కరిస్తున్న డిఎంఅండ్‌హెచ్‌ఓ

ఈ నెల 9వ తేదీ నుండి 15వరకు పారామెడికల్ ఆప్తాల్మిక్ ఆఫీసర్లు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు,ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తల ద్వారా ప్రజలకు గ్లకోమా గురించి అవగాహన కల్పిస్తున్నట్లు డిఎం అండ్‌హెచ్‌ఓ శాంతికళ తెలిపారు. మంగళవారం డిఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో గ్లకోమా వారోత్సవాల్లో భాగంగా కంటి వ్యాధులు, చూపుపై కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంటి అద్దాలను తరచుగా మార్చాల్సి రావడం, మసక వెలుతురులో వస్తువులను గుర్తించకపోవడం, లైట్ల చుట్టూ రంగుల వలయాలు ఉన్నట్లు కనిపించడం వంటి లక్షణాలు ఉన్నట్లయితే ప్రాథ మిక దశలోనే చికిత్స చేయించుకుంటే కంటి చూపును కాపాడుకోవచ్చన్నారు. ఆలస్యం చేస్తే కంటిచూపు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు.డాక్టర్ ఉమ, అంధత్వ నివారణ అధికారి డాక్టర్ సంధ్యారెడ్డి,డాక్టర్ శైలేష్ కుమార్, నోడల్ ఆఫీసర్ సికిల్ సెల్,శ్రీనివాసులు శెట్టి,చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

## బ్రాహ్మణపల్లిలో పొలం పిలుస్తుంది

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :**

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించినట్లు మండల వ్యవసాయాధికారి బివిజి సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు మండలంలో 5871మంది రైతులు పిఎం కిసాన్ రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. అయితే బ్రాహ్మణపల్లి గ్రామంలో ఇంకా 80మంది రైతులు పిఎం కిసాన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వారందరు వెంటనే రైతు సేవా కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. అలాగే వ్యవసాయ యాంత్రికరణకు కావాల్సిన పనిముట్ల కొరకు మీ సమీపం కేంద్రంలో పేరు నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ భాస్కర్, విహెచ్‌ఏ నగేష్, రైతులు పాల్గొన్నారు.




## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**పత్తికొండ, మేజర్ న్యూస్ :** సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అర్బన్ సిఐ జయన్న సూచించారు. మంగళవారం పట్టణంలోని శాంతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సోషల్ మీడియాను వేదికగా చేసుకొని సైబర్ నేరగాళ్లు స్టాకు మార్కెట్, అసైన్డు పెట్టుబడులు పెడితే అధిక లాభాలను పొందవచ్చని ఆశ చూపించి తమ ఖాతాలో డబ్బులను కాజేస్తారన్నారు. సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని, ఒకవేళ సైబర్ నేరాలకు మోసపోయినట్లయితే తక్షణమే 1930కు కాల్ చేయాలన్నారు.



## తమ సమస్యలు పరిష్కరించాలని వినతి

వినతిపత్రం అందజేసిన బిల్డింగ్ కాంట్రాక్టర్ అసోషియేషన్ సభ్యులు

**బనగానపల్లెమేజర్,న్యూస్:** మంగళవారంనాడు సచివాలయంలోని రాష్ట్ర రోడ్లు భవనాల శాకా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డిని బిల్డింగ్ కాంట్రాక్టర్ అసోషియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంత్రి బి.సికి వినతీపత్రాన్ని అందజేశారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి బి.సి వీలైనంత వరకు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

సూర్య



# ఎండిపోతున్న పంటలను కాపాడండి

- కేసీ కెనాల్ 16వ బ్లాక్ వద్ద 5 గేజీల నీరు విడుదల చేయండి
- కలెక్టర్‌ను కలిసిన గోస్పాడు రైతులు



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో:** కేసీ కెనాల్ 16వ బ్లాక్ వద్ద ఆయకట్టు రైతుల పొలాలు ఎండిపోతున్నాయని రైతులు సుబ్బారావు, వెంకటేశ్వరరావు, గోపాలకృష్ణ, మురళీ, వెంకటరెడ్డి, వెంకట దాసులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం గోస్పాడు మండల రైతులు నంద్యాల ఎంపీ కార్యాలయానికి చేరుకున్నారు. కార్యాలయ ఇన్‌చార్జి నరహరి విశ్వనాథ్‌రెడ్డిని కలిసి సమస్యను విన్నవించారు. ఆయన ఎంపీ బైరెడ్డి శబరితో రైతులను మాట్లాడించారు. రైతులు మాట్లాడుతూ 16వ బ్లాక్ కింద మిరప, వరి, మొక్కజొన్న పంటలను సాగు చేశామని అన్నారు. ఆయకట్టు పొలాలకు నీరు అందక ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన ఎంపీ రైతుల సమస్యలను సానుకూలంగా విన్నతరువాత కలెక్టర్‌ను కలవాలని కోరారు. తాను ఇరిగేషన్ మంత్రితో చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం విశ్వనాథ్‌రెడ్డితో కలిసి రైతులు కలెక్టర్‌ను క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం రైతులు మాట్లాడుతూ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారని అన్నారు. ఇరిగేషన్ అధికారులతో మాట్లాడిన తరువాత రైతులు కోరిన విధంగా ఆయకట్టు పొలాలకు నీరు అందేలా చూస్తానని తెలిపారని అన్నారు. ఆయన వెంట వీరారెడ్డి, యాళ్ళూరు వెంకటరెడ్డి, గోపాలకృష్ణ, తదితరులు ఉన్నారు.

# పేదల గృహ నిర్మాణాల కోసం అదనపు ఆర్థిక సహాయం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో అసంపూర్తి ఇళ్ళ నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం అదనపు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి వెల్లడించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్‌హాల్‌లో గృహ నిర్మాణాల ప్రగతిపై అధికారులతో సమీక్షించారు. ఈసమావేశంలో హౌసింగ్ ఈఈ హరిహరగోపాల్, డ్వామా పీడీ వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, బీసీ, ఎస్టీ, పివిటిఇలకు గృహాలు మంజూరై ఇంకా వివిధ దశలో అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న గృహాలను పూర్తి చేయడానికి అదనపు ఆర్థిక సాయం అందించేందుకు అనుమతిస్తూ జీఓఆర్‌టీ నెంబర్ 9 ద్వారా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. స్వర్ణాంధ్ర విజన్ లక్ష్యంలో భాగంగా 2029నాటికి అందరికి ఇళ్లు నిర్మించాలనే లక్ష్యంలో భాగంగా అసంపూర్తి నిర్మాణంలో ఉన్న గృహాలను పూర్తి చేయడానికి అదనపు ఆర్థిక సాయం అందిస్తుందన్నారు. ప్రస్తుత యూనిట్ విలువ రూ.1.80లక్షలకు



గృహ నిర్మాణాల ప్రగతిపై అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ రాజకుమారి

అదనంగా ఎస్సీలకు రూ.50వేలు, బీసీలకు రూ.50వేలు, ఎస్టీలకు రూ.75వేలు, పివిటీజీలకు లక్ష రూపాయల చొప్పున సాయం అందిస్తున్నట్లు తెలిపారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ.35వేల నుంచి రూ.లక్ష వరకు రుణం పొందవచ్చన్నారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సంబంధించి గృహాలు నిర్మించుకుని 21,910మంది లబ్ధిదారులకు రూ.114,24కోట్లు అదనపు సాయం అందుతుందన్నారు. జిల్లాలో మే నెలాఖరు నాటికి 7,069గృహాలు పూర్తి చేయాలని కేటాయించిన లక్ష్యాన్ని రోజువారి లక్ష్యంగా నిర్దేశించుకుని పూర్తి చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న 17,347 పొజిషన్ సర్టిఫికెట్లు జారీకి సంబంధించి తహశీల్దార్లతో మాట్లాడి క్లియర్ చేసుకోవాలన్నారు.

**ఉపాధి వేతనదారుల లక్ష్యాన్ని అధిగమించండి :** జాతీయ ఉపాధి హామీ పథకం కింద పెండింగ్‌లో ఉన్న 9లక్షల వేతనదారుల బడ్జెట్ లక్ష్యాన్ని అధిగమించేందుకు ఏపీడీలు, ఎంపీడీవోలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో అధికారులతో సమీక్షించారు. 80 నుంచి 90రోజుల పనిదినాలకు చేరువలో ఉన్న కుటుంబాలకు గుర్తించి వంద రోజులు పనిదినాలు పూర్తి చేయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆళ్ళగడ్డ, బండి ఆత్మకూరు, చాగలమర్రి, కొత్తపల్లి, రుద్రవరం, అవుకు, తదితర 9 మండలాలు లేబర్ బడ్జెట్‌లో వెనుకబడి ఉన్నాయన్నారు.

# పోసానికి ఓ వైపు ఊరట.. మరోవైపు టెన్షన్..!

- జైలా, పిటీ వారెంట్లా - ఆదోని కోర్టులో బెయిల్ మంజూరు



**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** గత ఏడాది ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సిఎం చంద్రబాబు,డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌లను దూషించడంతో రాష్ట్రంలోని ఆయా పోలీస్‌స్టేషన్లలోపోసాని కృష్ణ మురళీపై కేసు నమోదైన విషయం పాఠకులకు విధితమే. అయితే 17పోలీస్‌స్టేషన్లలో కేసులు నమోదు కాగా పోలీసులు పిటీ వారెంట్లు వేసి హైదరాబాద్‌లో ఉన్న పోసాని కృష్ణమురళీని గుంటూరు సబ్ జైలుకు తరలించారు. అలాగే కర్నూలు జిల్లా ఆదోని త్రీ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో కూడా కేసు నమోదు కావడంతో ఆదోని త్రీటౌన్ పోలీసులు అక్కడి నుంచి ఈ నెల 4న కర్నూలు జెఎఫ్‌సిఎం కోర్టులో హాజరు పరచగా ఈ మేరకు జడ్జి 14రోజులు రిమాండ్ విధించారు. అప్పటి నుండి కర్నూలు సబ్‌జైలులో ఉంటున్న పోసానిని పిటి వారెంట్లు వేసిన స్టేషన్లకు తరలిస్తూ తిరిగి కర్నూలు సబ్ జైలులోనే ఉంచారు. ఆదోని పోలీసులు వేసిన పిటి వారెంట్‌కు బెయిల్ మంజూరు కావడంతో పోసానిని విడుదల చేస్తారని అతని తరుపు న్యాయవాది,బంధువులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ బెయిల్ మంజూరుకు రూ.20వేల పూచికత్తు, ఇద్దరు జామీన్‌దారులతో విడుదల చేసుకోవచ్చని కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఇంకా భవాణీపురం కేసుల్లో రెండోసారి విచారించేందుకు పిటి వారెంట్ వేయడం జరిగింది. హైకోర్టులో కొన్ని క్యాష్ పిటషన్లు వేయగా అందులో ఉపశమనం లభించినా ఇంకా కొన్ని పిటి వారెంట్లు పెండింగ్‌లో ఉన్నాయి. అయితే 17పిటి వారెంట్లలో కేవలం 6,7స్టేషన్లలో మాత్రమే బెయిల్ మంజూరు అయ్యింది. అయితే మిగతా వారెంట్లలో పోసానిని ఇక్కడి నుండి పోలీసులు పిటి వారెంట్లతో మళ్లీ తీసుకెళ్తారా లేదా విడుదల చేస్తారా అనేది ఉత్కంఠగా మారింది.

# సుంకేసుల గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



**అవుకుమేజర్,న్యూస్ :** అవుకు మండలం సుంకేసుల గ్రామం లో మండల వ్యవసాయ అధి కారి పొలం పిలుస్తోంది కార్య క్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రబీ సీజన్‌కు సంబం.దించి అవుకు మండలంలో 4994 మంది రైతులు 14957 ఎకరాల్లో పంటల సాగుకు సంబంధించి ఈ పంట నమోదు చేసినట్లు మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ హక్ తెలిపారు. సుంకేసుల రైతు సేవా కేంద్రంలో ప్రదర్శించిన ఈ పంట ముసాయిదా జాబితాను ఆయన పరిశీలించి మాట్లాడుతూ ఈ పంట ముసాయిదా జాబితా తనిఖీ నిమిత్తం మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో ఈ నెల 20వ తేదీ వరకు ప్రచురించనున్నట్లు తెలిపారు. రైతులు జాబితాను పరిశీలించి రైతు పేరు, విస్తీర్ణం, పంట, నీటి వసతి ఇతర ఏమైన పొరపాట్లు ఉంటే గ్రీవెన్స్ రూపంలో అర్జీ అందజేసి రైతు సేవా కేంద్రం సిబ్బందికి తెలియజేసి సరిచేసుకోవాలని తెలిపారు. చేర్పులు మార్పుల తరువాత ఈ నెల 22వ తేదీన ప్రచురించే జాబితాల్లో ఎటువంటి సవరణలు చేయబోమని స్పష్టం చేశారు. విహెచ్ఏ పఠాన్ నాయక్, గ్రామ నాయకులు చంద్ర శేఖర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ప్రశ్నా పత్రాలు పదిలం

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్ :** కొలిమిగుండ్ల మండలం పదవ తరగతి ప్రశ్నాపత్రాలు రూట్ ఆఫీసర్స్ మరియు మండల విద్యాధికారి రాజయ్య ప్రశ్నాపత్రాలను చీఫ్ డిపార్మెంటల్ ఆఫీసర్స్ అయిన వారికి అందజేయగా వారు పోలీసు స్టేషన్‌లో భద్రపరచడం జరిగింది. కొలిమిగుండ్ల మండలంలో 560 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని మండలంలోని సెంటర్లలో అంకిరెడ్డిపల్లె జిల్లా పరిషత్ హైస్కూల్ కొలిమిగుండ్ల జిల్లా పరిషత్ హైస్కూల్ , ఎపీ మోడల్ స్కూల్, తిమ్మనాయునిపేట సెంటర్స్ నందు పరీక్షలకు హాజరవుతున్నారని ఈ సందర్భంగా మండల విద్యాధికారి రాజయ్య తెలపడం జరిగింది.

# యూనివర్శిటీలో మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేయండి

- వైస్ ఛాన్సలర్‌ను కోరిన బిసి సంక్షేమ సంఘం

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** రాయలసీమ యూనివర్శిటీలో మహనీయుల విగ్ర హాలు ఏర్పాటు చేయాలని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి వేంపెంట రాంబాబు కోరారు. ఈ మేరకు మంగళవారం యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వెంకట బసవరావుకు వినతి పత్రం సమర్పించారు. సామాజిక ఉద్యమకారులైన మహాత్మ జ్యోతిరావు పూలే, మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తదితరుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని, ఇవి విద్యార్థులకు స్ఫూర్తినిస్తాయని ఆయన చెప్పారు. అనుమతిస్తే జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి నక్కలమిట్ట శ్రీనివాసులు పూలే దంపతుల విగ్రహాలను అందించేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. నక్కలమిట్ట శ్రీనివాసులు ఉమ్మడి కర్నూలు జిల్లాలోని 100 పాఠశాలల్లో విగ్రహాలు ఏర్పాటు చేయించారని ఆయన తెలిపారు. యూనివర్శిటీలో ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ బి.విజయకుమార్‌నాయుడు, రమేష్‌యాదవ్, నాగేశ్వరరావు, వెంకటస్వామి, రోజా, మాలిక్, రాముడు, తెదేపా బెస్త సాధికారిక కమిటి జిల్లా కన్వీనర్ పిజి వెంకటేష్, ఉప్పరి శివన్న తదితరులు పాల్గొన్నారు.

# మా పేరును ఉపయోగించుకోవద్దు

- అలా చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటాం
- క్రిడో స్కూల్ యాజమాన్యాన్ని హెచ్చరించిన
- శ్రీ లక్ష్మీ పాఠశాల కరస్పాండెంట్




మాట్లాడుతున్న కరస్పాండెంట్ పి శేషన్న

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్ న్యూస్ :** కర్నూలు నగరంలోని క్రిడో పాఠశాల యాజమాన్యం అక్రమంగా తమ పేరును ఉపయోగించుకుంటోందని శ్రీలక్ష్మి విద్యా సంస్థల కరస్పాండెంట్ పి.శేషన్న ఆరోపించారు. శ్రీలక్ష్మి పేరును ఉపయోగించుకుంటే చట్టపరంగా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. శ్రీ లక్ష్మి విద్యాసంస్థల పేరుతో ఎవరైనా అక్రమంగా అడ్మిషన్లను తీసుకుంటే అట్టివారిపై చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు.. మంగళవారం ఎన్ఆర్ పేటలోని శ్రీ లక్ష్మి పాఠశాలలో విద్యాసంస్థల సెక్రటరీ అరుణ శ్రీ, డైరెక్టర్ దీక్షిత్‌తో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా శేషన్న మాట్లాడుతూ సోషల్ మీడియా వేదికగా శ్రీ లక్ష్మి క్రిడో స్కూల్ యాజమాన్యం అనైతికంగా తమ శ్రీ లక్ష్మి పాఠశాల పేరును ఉపయోగించుకుంటోందని ఆరోపించారు. శ్రీ లక్ష్మి క్రిడో ది స్కూల్స్ ( ఏ యూనిట్ ఆఫ్ (శ్రీ లక్ష్మి స్కూల్స్) పేరుతో అడ్మిషన్ల కోసం పోస్టులు పెడుతున్నారని వారికి ప్రభుత్వం నుంచి ఎలాంటి గుర్తింపు లేదని తల్లిదండ్రులు గుర్తుంచుకోవాలన్నారు. శ్రీ లక్ష్మి విద్యా సమాజం శ్రీ లక్ష్మి విద్యాసంస్థలను జూన్ 1 2024 నాటికి పూర్తిగా తమకు స్వాధీనం చేసిందని ఆయన వివరించారు. తల్లిదండ్రులు,నగర ప్రజలు వాస్తవాన్ని గమనించాలని విజ్ఞప్తి చేశారు. శ్రీ లక్ష్మి సమాజం శ్రీ లక్ష్మి పాఠశాలల పేరును స్కూల్ యాజమాన్యం పేరును ఎవరైనా వాడుకున్నట్లయితే అట్టి వారిపై న్యాయపరంగా, చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# జూపాడుబంగ్లా పోలీసు స్టేషన్‌కు చేరిన ప్రశ్నా పత్రాలు

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ 2025-26 విద్యా సంవత్సరానికి గాను 10వ తరగతి పరీక్షలను ఈ నెల 17వ తేదీ నుంచి నిర్వహించేందుకు షెడ్యూల్ ప్రకటించింది. ఇందులో భాగంగా జిల్లా కేంద్రం నుంచి 10వ తరగతి ప్రశ్నా పత్రాలు జూపాడుబంగ్లా పోలీసు స్టేషన్ కు మంగళవారం పోలీసు బందోబస్తు మధ్య చేరుకున్నాయి. హెడ్ కానిస్టే బుల్ నాగరాజు, కానిస్టేబుల్ ఇంతియాజ్ వలీ సమక్ష్యంలో భద్రపరిచారు. జూపాడుబంగ్లా కింద రెండు పరీక్షా కేంద్రాలు ఉండగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 210 మంది విద్యార్థులు, ఏపీ మోడల్ స్కూల్ 220 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. చీఫ్ సూపరింటిండెంట్ ఆఫ్ ఎగ్జామి నర్లుగా రవికుమార్, వెంకటేశ్వర్లు, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లుగా స్వామి శేఖర్, వెంకటేశ్వర్లు, క్లర్క్‌గా ఉపాధ్యాయులు సుధాకర్‌లు విధులు నిర్వహించనున్నారు.

